Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Catering
హోరిక, హోసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రయిటర్: సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాచలం కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 175 విశాఖపట్నం, 23 ఏప్రిల్ 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మహమ్మదీయుల అభివృద్ధికి మోదీ హామీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉత్తరప్రదేశ్‌లోని అలీఘడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోపై మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. మహిళల దగ్గర ఉన్న బంగారాన్ని లాక్కుంటామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చిందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్‌కు గెలిస్తే దేశ ప్రజల సంపదను లాక్కుంటారని హెచ్చరించారు. అలీఘడ్ అంటే ఒకప్పుడు సీరియల్ పేలుళ్లకు మారుపేరుగా ఉండేదన్నారు ఇప్పుడు. యోగి పాలనలో ఇప్పుడు యూపీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. కాంగ్రెస్, సమాజ్‌వాదీ (ఎస్పీ) పార్టీలపై విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చాయని.. ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడలేదంటూ మండిపడ్డారు. ముస్లింల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం నేను ఏనాడూ ఏమీ చేయలేదని అణగారిన ముస్లింల దుస్థితిపై చర్చిస్తే వారి వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వారికి ఇచ్చే ఫలాలన్నింటిని లాక్కుందని.. ముస్లింలు దుర్భర పరిస్థితులలో జీవించవలసి వచ్చిందంటూ పేర్కొన్నారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు చేసిన ముస్లిం మహిళకు న్యాయం చేశామని మోదీ పేర్కొన్నారు.

గత పది సంవత్సరాలలో ముస్లింల అభ్యున్నతికి పాటుపడ్డామని మోదీ గుర్తుచేశారు. ట్రిపుల్ తలాక్ బాధితురైన చాలా ముంది కూతుళ్ల జీవితాలు నాశనమయ్యాయి. ఇప్పుడు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం చేసి వారి జీవితాలకు భద్రత కల్పించామన్నారు. నేడు, భారతదేశం హజ్ కోటా పెరగడమే కాకుండా ఏసి నియమాలు కూడా సులభతరం చేశామన్నారు. పురుషుడు లేకుండా హజ్‌కు వెళ్లేందుకు కూడా ప్రభుత్వం మహిళలను అనుమతించిందన్నారు. ఈ రోజుల్లో నేను గత 10 సంవత్సరాలలో చేసినది కేవలం ట్రైలర్ మాత్రమేనని.. ఇంకా చాలా పని ఉందన్నారు. తాను ఇంత మాట్లాడినా.. ఎస్పీ, కాంగ్రెస్ వాళ్లకు ఏమీ అర్థం కావడం లేదంటూ దుయ్యబట్టారు. ఇప్పటికే.. INDIA కూటమి సభ్యులు చాలా నిరాశలో

(మిగతా 2లో)

న్యాయ విద్యా విధానం సక్రమంగానే ఉంది: సుప్రీం కోర్టు

దిల్లీ: ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి తర్వాత నేరుగా మూడేళ్ల లా కోర్సు (ఎల్ఎల్‌బీ) చదివేందుకు అవకాశం ఉండాలని అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అగ్రహం వ్యక్తంచేసింది. ఇందులో ఆలోచించడానికి ఏం లేదని, ప్రస్తుత కోర్సు విధానం సరిగ్గానే ఉందని తేల్చి చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు నిరాకరించింది.

ప్రస్తుతం.. డిగ్రీ పూర్తి చేసినవారు మూడేళ్ల లా కోర్సులో, ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైనవారు అయిదేళ్ల లా కోర్సులో చేరడానికి అర్హులు. అయితే, ఇంటర్ తర్వాత నేరుగా మూడేళ్ల కోర్సుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీని నియమించేలా కేంద్రం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ పిటిషన్ దాఖలు చేశారు. మేధావులైన విద్యార్థులు మూడేళ్లలోనే న్యాయవాద కోర్సును పూర్తి చేయగలరని, ప్రస్తుత విధానం వల్ల అయిదేళ్ల కోర్సుతో వారికి సమయం వృథా అవుతుందని పేర్కొన్నారు. దీనివల్ల పేదలు, ముఖ్యంగా అమ్మాయిలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర

(మిగతా 2లో)

పదో తరగతి ఫలితాలలో బాలికలదే పై చేయి

599 మార్కులు సాధించిన మనస్వి

అమరావతి: పదో తరగతి పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. విజయవాడలో సోమవారం ఉదయం 11 గంటలకు విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ఫలితాలు విడుదల చేశారు. ఈ ఏడాది మొత్తం 6,23,092 లక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1,02,528 మంది గతంలో పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా ఉన్నారు. తాజా ఫలితాల్లో 86.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రతియేటా మాదిరిగానే ఈసారి కూడా ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతంతో బాలికలు సత్తా చాటారు.

2024 ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కులకు గానూ 599 మార్కులు సాధించి ఏలూరు జిల్లాకు చెందిన అకుల వెంకట నాగ సాయి మనస్వి రాష్ట్రంలోనే టాప్ ర్యాంకర్‌గా నిలిచింది. ఒక్క సెకండ్ ల్యాగ్వేజ్ (హిందీ) మినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. హిందీ సబ్జెక్ట్‌లో వందకు 99 మార్కులు వచ్చాయి. ఈ మేరకు మనస్వి ఈ ఏడాది (2024) పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది.

బాలురు 84.02 శాతం, బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత పొందారు. బాలురు కంటే బాలికలు 4.98 శాతం అధికంగా పాస్ పర్సెంటేజ్ సాధించారు.

జగన్‌పై షర్మిల ఫైర్

ఎన్నికల ప్రచారంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల దూకుడు పెంచారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూ వైసీపీ ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి జగన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జల్లాలోని ఎర్రగొండపాలెంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో షర్మిల పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యేను ఏకిపారేశారు. ఎమ్మెల్యేగా ఉండి బాగా సంపాదించారని.. అన్ని దోచేశారంటూ విరుచుకుపడ్డారు.

చెత్తలకు ఓటేయడం అవసరమా?

"ఎర్రగొండపాలెం ఎంఎల్ఏ బాగా సంపాదించారు అంట కదా..! అన్ని కమీషన్ లు ఈయన వే అంట కదా..! మొత్తం దోచేశారు అంట కదా..! ఈయన మంచోడు అయితే ఇక్కడ నుంచి ఎందుకు మార్చారు? మన ఇంట్లో చెత్త ఉంటే అవతల వేస్తాం. ఈయన చెత్త అని వీళ్ళే ఒప్పుకున్నారు కదా..! ఇలాంటి చెత్తలకు, చెత్త పార్టీలకు ఓటు వేయడం అవసరమా? జగన్‌కుకి ఓటు వేస్తే ఈ నియోజకవర్గం బాగుపడుతుంది అనుకున్నారు. ఏం ఉద్ధరించారు?" అంటూ విమర్శలు, ప్రశ్నలు కురిపించారు వైఎస్ షర్మిల.

తట్టెడు మట్టి తీయలేదు...

వెలుగొండ ప్రాజెక్ట్ వైఎస్సార్ కట్టాలని అనుకున్న

(మిగతా 2లో)

భామిడి వేడికి తట్టుకోలేక నడిరోడ్డుపై కారు దగ్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఎన్ఏడి నుంచి గోపాలపట్నం మీదగా పెందుర్తి రోడ్డులో గోపాలపట్నం బంకు మధ్య రోడ్డులో ఏపీ 31 టీపీ 6893 అనే నెంబర్ గల కారు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది ఈ అగ్ని ప్రమాదం ఎండవేడికి కారు యొక్క ఇంజన్ వేడికి తట్టుకోలేక కారు ఇంజన్లో ఒక్కసారిగా మంటలు రావడంతో కారులో ప్రయాణిస్తున్న కారు ఓనర్ అప్రమత్తమై కారుని గోపాలపట్నం పెట్రోల్ బంకు దగ్గర మధ్యలో ఆపి దిగిపోయారు. ఈ ప్రమాదంలో కారు నష్టం తప్ప ప్రాణ నష్టం కానీ ఎటువంటి జరగలేదు కారును మెకానిక్ షాపు దగ్గర నుంచి ఇంటికి తీసుకెళుతున్న మార్గం మధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లుగా ఆ కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి తెలిపారు.

కాంగ్రెస్ అసలు, డమ్మీ అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ...

సూరత్‌లో తొలి ఎంపీ స్థానం బీజేపీ కైవసం

గుజరాత్ లోని సూరత్ పార్లమెంట్ స్థానం ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ అభ్యర్థి నీలేష్ కుంభాని నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఆయన పోటీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. దీంతో బీజేపీ ఎంపీ అభ్యర్థి ముకేశ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో తొలి ఎంపీ స్థానాన్ని బీజేపీ ఖాతాలో వేసుకుంది.

దేశంలోనే అత్యధిక ధనవంతుడైన అభ్యర్థి

గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి

ఆస్తులు రూ.5,785 కోట్లు

గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ దేశంలోనే అత్యంత ధనిక ఎంపీ అభ్యర్థిగా నిలుస్తున్నారు.

(మిగతా 2లో)

విశాఖ పార్లమెంటు స్థానానికి ఐదు నామినేషన్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి ఐదో రోజు సోమవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వివిధ పార్టీల నుంచి అభ్యర్థులు విశాఖ పట్టణం పార్లమెంటు ఆర్.వో., జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ. మల్లికార్జున లకలిసి తన కార్యాలయంలో ఏడు సెట్ల పత్రాలు అందజేశారు.

తెదేపా, జనసేన, భాజపా కూటమి నుంచి ఉమ్మడి అభ్యర్థులుగా మతుకుమిల్లి శ్రీ భరత్, మతుకుమిల్లి తేజస్విని ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి తన కార్యాలయంలో అందించారు. విశాఖ ఎంపీ అభ్యర్థులుగా వైకాపా నుంచి బొత్స ఝాన్సీలక్ష్మి మూడు సెట్లు, బొత్స అనూష ఒక సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అలాగే సమాజ్ వాదీ పార్టీ నుంచి జాలాది విజయ కుమారి సోమవారం మరొక సారి రెండో సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ముందుగా ఆయా అభ్యర్థుల పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి, ఏఆర్వో కె. మోహన్ కుమార్ పరిశీలించి సహకారం అందించారు.

వివిధ పార్టీల అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున నామినేషన్ పత్రాలు స్వీకరించి ప్రతిజ్ఞ చేయించారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు బస్య శక్తి
ఫిట్ ఎర్లీ
చకావట్ సే సత్తర్ ఉపరాన్
ఫిట్ ఎర్లీ

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయాప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ బక్తార్స్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశ్రితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

Compli

(మొదటి పేజీ తరువాయిలు)

మహమ్మదీయుల అభివృద్ధికి మోదీ హామీ

మునిగిపోయారని, వారికి భవిష్యత్తు వైపు చూసే ధైర్యం లేదని మోదీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం గురించి మోదీ ఎందుకు మాట్లాడతారు అంటున్నారు.. భారతదేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా మార్చడం గురించి ఎందుకు గుర్తుచేయరన్నారు. ఈ వ్యక్తులు తమ కుటుంబం, అధికారం కోసం దురాశతో ప్రజలను మోసగించడం తప్ప ఏమీ చేయరంటూ ధైర్ య అయ్యారు.

న్యాయ విద్యా విధానం సక్రమంగానే ఉంది: సుప్రీం కోర్టు

అనవసరం వ్యక్తం చేసింది. "మూడేళ్ల కూడా ఎందుకు..? హైస్కూల్ పూర్తవగానే నేరుగా లా ప్రాక్టీస్ మొదలుపెట్టేయండి" అంటూ పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. "వాస్తవానికి న్యాయవిద్యకు ఐదేళ్ల కోర్సు కూడా తక్కువే. అయితే ప్రస్తుత విధానం సరిగ్గానే పనిచేస్తుంది. దీనిపై ఆలోచించడానికి ఏం లేదు. ఇక, ప్రస్తుతం జిల్లాస్థాయి న్యాయవ్యవస్థల్లో 70శాతం మంది మహిళలు ఉన్నారు. రానున్న రోజుల్లో మరింతమంది ఇందులో చేరుతారు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. పిటిషనను ఉపసంహరించుకోవాలని ఆదేశించింది.

599 మార్కులు సాధించిన మనస్వి

విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ నమోదు చేసి పదో తరగతి పరీక్షల ఫలితాలను నేరుగా చెక్ చేసుకోవచ్చు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా 3,473 కేంద్రాల్లో మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈసారి పరీక్షలు జరిగిన 22 రోజుల్లోనే పదో తరగతి ఫలితాలను విద్యాశాఖ ప్రకటించడం విశేషం.

జగన్‌పై షర్మిల ఫైర్

ప్రాజెక్ట్ అని.. 4.50లక్షల ఎకరాలకు సాగునీరు.. 15 లక్షల మందికి త్రాగునీరు అందించే ప్రాజెక్ట్ అని తెలిపారు. ప్రాజెక్ట్ 60 శాతం వైఎస్సార్ హయాంలో పూర్తి చేశారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు హయాంలో ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఈ ప్రాజెక్ట్‌పై జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబును విమర్శ చేశారని.. అధికారంలో వచ్చాక 6 నెలల్లో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఐదేళ్ల అధికారం అనుభవించి తట్టెడు మట్టి తీయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలుగొండ పూర్తి చేయకుండా ఇన్నాళ్లు గాడిదలు కాశారా? అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

వీళ్ల వైస్సార్ వారసులు?

వైస్సార్ వారసులు వీళ్లా అని మండిపడ్డారు. సాగునీరు లేదు.. త్రాగునీరు లేదన్నారు. గుక్కెడు నీళ్ళ కోసం ప్రజలు అల్లాడుతున్నారని తెలిపారు. సాగునీరు లేక నియోజకవర్గంలో వలసలు పోతున్నారని అన్నారు. అభివృద్ధి చేయలేని వీళ్ళు వైఎస్సార్ వారసులు కాదన్నారు. రైతులకు కనీసం డ్రిప్ ఇరిగేషన్ కూడా లేదన్నారు. వైఎస్సార్ హయాంలో రైతును రాజులా చూసుకున్నారన్నారు. వారసుడు జగన్ హయాంలో కనీసం పంట నష్టపోతే పరిహారం కూడా ఇవ్వలేదని వ్యాఖ్యలు చేశారు. జాబ్ క్యాలెండర్ అని మోసం చేశారని.. 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు.

దేనికి సిద్ధం...

ఒక్క హామీ నిలబెట్టకుండా ఇప్పుడు సిద్ధం అంటూ బయలుదేరారంటూ ఎద్దేవా చేశారు. దేనికి సిద్ధం సార్ అని అడుగుతున్నామన్నారు. "మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలు నెరవేర్చకుండా మోసం చేయడానికి సిద్ధమా? మద్యనిషేధం అని హామీ ఇచ్చి కల్తీ మద్యం అమ్మడానికి సిద్ధమా? రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేయడానికి సిద్ధమా? అటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలను వైసీపీ ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తోందన్నారు. ప్రజల త్యాగాలు అసలు పట్టడన్నారు. వైస్సార్ వారసులు అయితే ఇలాగేనా పాలన అని. ఇది వైస్సార్ పాలన కాదు. అంతా దోపిడీ పాలన, దొంగల పాలన. అంతా మాఫియాల పాలన. వైసీపీ ది హత్య రాజకీయాల పాలన.- న్నాన్నను పొట్టన పెట్టుకున్న వాళ్లకు మళ్ళీ సీట్ ఇచ్చారు.మళ్ళీ మళ్ళీ హత్యా రాజకీయాలు చేసే వాళ్లకు ఓటు వెయొద్దు. ఈ దొంగలకు, దోపిడీ దారులకు ఓటు వేయొద్దు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి" అని ఏపీసీసీ చీఫ్ షర్మిల పేర్కొన్నారు.

దేశంలోనే అత్యధిక ధనవంతుడైన అభ్యర్థి

గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి ఆస్తులు రూ.5,785 కోట్లు

తన కుటుంబానికి రూ.5,785.28 కోట్ల విలువైన ఆస్తులున్నట్లు ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. అందులో చరాస్తుల విలువ 5,598.65 కోట్లు కాగా స్థిరాస్తులు 186.63. ఇక అప్పులు 1,038 కోట్లు ఉన్నట్లు తెలిపారు. వైద్యుడైన చంద్రశేఖర్ ఆమెరికాలో వైద్యవృత్తిలో పాటు వివిధ వ్యాపారాల్లో సక్సెస్ అయ్యారు.

బొగ్గు సంక్షోభాన్ని పరిష్కరించడంలో వాటాదారులందరి సహాయం కోరిన శ్రీ అతుల్ భట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ అధ్యక్షమైన పారిశ్రామిక ప్రగతికి మరియు జాతీయ గౌరవానికి ప్రతీకగా గత ఎన్నో ఏళ్లుగా ఒక తెలుగు వెలిగింది, గణనీయమైన సహకారాలు మన దేశ అభివృద్ధి కి దోహద పడ్డాయి. ఉక్కు పరిశ్రమలో కీలక పాత్రధారిగా, పంతొనల నుండి రైల్వేలు, హైవేలు మరియు ఎత్తైన భవనాల నుండి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ ప్రతిష్టాత్మక కట్టడాలు, ప్రాజెక్ట్ వరకు వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు అధిక-వాణ్యత ఉక్కును సరఫరా చేయడం ద్వారా దేశ నిర్మాణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించింది. శ్రేష్ఠత మరియు సృజనాత్మకతకు యొక్క నిబద్ధత భారతదేశ పారిశ్రామిక రంగం లో విశిష్టమైన పేరొందడమే కుండా ప్రపంచ వేదికపై మన దేశం యొక్క ఆర్థిక స్థితిస్థాపకతను బలపరిచింది.

ఆంధ్ర ప్రదేశ్ లో ప్రభావం దాని ఉక్కు ఉత్పత్తి సౌకర్యాలకు మించి విస్తరించింది, ఎంతగానో పేరు గాంచింది. ఇది సామాజిక-ఆర్థిక వృద్ధికి ప్రేరణగా ఉంది, కార్యకలాపాలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆధారపడిన లక్షలాది మంది వ్యక్తులు మరియు కుటుంబాలకు ఎంతగానో దోహదపడింది. ఉద్యోగ కల్పన, వైవిణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రామల ద్వారా, పారిశ్రామిక రంగాన్ని మార్చడమే కాకుండా లెక్కలేనన్ని ప్రజల జీవితాలను కూడా తాకింది, వారికి జీవనోపాధి మరియు శ్రేయస్సు కోసం అవకాశాలను అందిస్తోంది.కమ్యూనిటీల శ్రేయస్సు కోసం అచంచలమైన అంకితభావం, నవాళ్లను ఎదుర్కొనే ఆశ మరియు స్థితిస్థాపకతను ప్రేరేపించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పయనం లో ని గత ఎన్నో ఏళ్లుగా అంతర్భాగంగా చేసింది.

మీ అందరికీ తెలిసినట్లు అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ వద్ద 12.04.2024 నుండి కార్యకలాపాలు నిలిచిపోయిన కారణంగా ప్రస్తుతం తీవ్రమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ అంతరాయం ఉత్పత్తి ప్రక్రియలకు అవసరమైన ముడి పదార్థాలు కోకింగ్ బొగ్గు మరియు సున్నపురాయి సహా అందక సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది.

ప్రస్తుత పరిస్థితి అందోళనకరంగా ఉంది మరియు పరిస్థితులను మెరుగు పరచడానికి వేగవంతమైన చర్య అత్యవసరం. ఎంతో ముఖ్యమైన ఈ ముడిసరుకులు అందకపోవడం వల్ల యొక్క కార్యకలాపాలు తీవ్ర స్థాయిలో ఎఫెక్ట్ అయ్యాయి తత్ఫలితంగా, దేశం యొక్క పురోగతికి దోహదపడే సామర్థ్యం చాలా ప్రమాదంలో ఉన్నాయి.

ఈ అత్యవసర ఆవశ్యక సమయంలో పౌరులు, వాటాదారులు, కాంట్రాక్ట్ కార్మికులు మరియు ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో సహకరించాలని సి ఎం డి శ్రీ అతుల్ భట్ అభ్యర్థించారు.

ఈ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరి సమయానుకూల జోక్యం, సహాయ సహకారాలు నిరంతరాయంగా మరియు సురక్షితమైన కార్యకలాపాలను నిం చేకార్చడమే కాకుండా మనందరి మరియు దేశం యొక్క సామూహిక సంక్షేమానికి కూడా ఎంతగానో దోహదపడుతుంది.

అందువల్ల, యొక్క కోకింగ్ కోల్ సున్నపు రాయిని అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ నుండి కి ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే తరలింపడానికి కి మీ తక్షణ సహకారం మరియు మద్దతును మేము అభ్యర్థిస్తున్నాము.

ఏడు శాసనసభ నియోజక వర్గాల్లో 18 నామినేషన్లు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో సోమవారం నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఏడు శాసనసభ నియోజక వర్గాల్లో 14 మంది నామినేషన్లు, కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి నలుగు రు నామినేషన్ల మెత్తం 18 మంది నామినేషన్ లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి దివ్య యనమల మూడు సెట్లు నామినేషన్ల దాఖలు చేశారన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం సీపీఐ పార్టీ అభ్యర్థి అర్జునరావు ఎగుపాటి ఒక సెట్, పిఠాపురం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి వంగా గీతా రెండు సెట్లుబీ జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి జగ్గారపుమల్లిభారున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కురసాల కన్నబాబు పెద్దాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నుంచి నిమ్మ కాయల చినరాజప్ప రెండు, నిమ్మకాయల రంగనాగ్ ఒక సెట్ స్వతంత్ర అభ్యర్థి మోటువల్లి శివకుమార్ రెండు సెట్లుబీ జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి బుంగా సత్యనారాయణ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. కాకినాడ పట్టణ నియోజకవర్గం వైఎస్సార్ సీపీ నుంచి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి రెండు సెట్లు, ద్వారంపూడి మహలక్ష్మి ఒక సెట్‌బీ తెలుగు నవనిర్మాణ పార్టీ అభ్యర్థి కాట్రు నాగబాబు, స్వతంత్ర అభ్యర్థి మడికి ప్రభాకరరావు ఒక్కొక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నవీన్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి కాకినాడ పట్టణానికి చెందిన పనుపులేటి ఎస్.వీ.ఎన్.భూషణం, జగ్గంపేట గోకవరం మండలం కామరాజు పేటకు చెందిన జనపరెడ్డి వెంకటరమణబీ కీర్తంపూడి మండలం పాలెంకు చెందిన బొడ్డేటి అప్పారావు స్వతంత్ర అభ్యర్థులుగాబీ జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి కృష్ణ ఏనుగపల్లి ఒక్కొక్క సెట్ చొప్పున నామినేషన్లను దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

5 వ రోజు 6 నామినేషన్లు దాఖలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 18 న ప్రారంభమయిన నామినేషన్ల ప్రక్రియ 5 వ రోజు అయిన సోమవారం 6 నామినేషన్ పత్రాలు దాఖలుఅయినట్లు నియోజక వర్గ ఎన్నికల అధికారి, ఆర్ డి ఓ భాస్కరరెడ్డి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసినవారిలో కాంగ్రెస్ పార్టీ నుండి హానిని వర్మ(భీమిలి)రెండు సెట్లు,అతని భార్య స్వప్న(భీమిలి)ఒక సెట్,బహుజన సమాజ్ పార్టీ నుండి, అలాగే స్వతంత్ర అభ్యర్థిగా భాగం గోపాలరావు(భీమిలి)రెండు సెట్లు స్వతంత్ర అభ్యర్థిని గా నందికొల్ల సంధ్య (మధురవాడ) ఒక సెట్ నామినేషన్లు దాఖలుచేసినట్లు ఆయన తెలిపారు.

ద్వారక నగర్ లో ధర్మశ్రీ కి బ్రహ్మరథం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చోడవరం వైసీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ చోడవరం పట్టణ పరిధిలో గల ద్వారకా నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారకానగర్ ప్రజలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ చోడవరంలో మరో అవకాశం ఇవ్వాలని కోరారు.

పంచాంగం

మంగళవారం 23-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

తిథి : శు. పూర్ణిమ తె. 04.13
నక్షత్రం : చిత్త రా. 09.52
వర్జ్యం : తె. 03.56 ల 05.39

పాఠశాల విద్యార్థులను అభినందించిన వీసీ

584 మార్కులు సాధించిన విద్యార్థిని దాక్షాయణి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం తన కార్యాలయంలో అభినందించారు. ఆంగ్ల మాధ్యమం పాఠశాలకు చెందిన విద్యార్థిని దాక్షాయణి 584 మార్కులు సాధించింది. అదే విధంగా పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు 500కైపై మార్కులను సాధించారు. మెత్తం పాఠశాల నుంచి 66 మంది పరీక్షకు హాజరు కాగా 65 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 54 మంది ప్రథమ శ్రేణిలో, 11 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులను, విద్యార్థులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు.

ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాలలో 77 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మెత్తం 52 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణులయ్యారు.

సంగీత రసికుల మన్ననలను అందుకున్న గురజ ఫణికుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ మ్యూజిక్ అకాడమి వారి ఏప్రిల్ నెల నమర్పించిన వాద్య కచేరీకి గూడూరు వాసి ప్రముఖ విద్వాంసులు శ్రీ గురజ ఫణికుమార్ తన వేణుగానముతో సంగీత రసికుల మన్ననలను అందుకున్నారు.

వీరికి వాయులీనంపై శ్రీ పెరవలి నందకుమార్ (గుంటూరు), మృదంగము పై శ్రీ సద్గురుచరణ్ (విజయవాడ), ఘట సహకారం శ్రీ రామకృష్ణ (తెనాలి) అందించి కచేరీకి రక్తికట్టించారు.

కార్యక్రమ నిర్వహణలో అకాడెమి సభ్యులు సర్వశ్రీ ఎంఎస్ శ్రీనివాసన్, బీవీ రాజారావు, డా.పేరాల బాలమురళి, సిహెచ్. దుర్గాప్రసాద్, ఎ.భుజంగరావులు పాలుపంచుకున్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 23-04-2024

తృప్తి

విశ్వంలో ప్రతి ఒక్కరూ ఆనందాన్నేకోరుకుంటారు. మానవుని సహజ స్థితి ఆనందం అంటాయి ఉపనిషత్తులు. కాని మనిషి ఎల్లప్పుడూ ఆనందంగా ఉండడు. కారణమేంటి ?

అకలితో రోడ్డుపై నకనక లాడుతూ తిరిగేవాడికి, పట్టెడన్నం లభిస్తే చాలు, అనుకుంటాడు. కడుపు నిండగానే, కట్టుకునేందుకు సరైన బట్టలు ఉంటే చాలు అనుకుంటాడు. ఆ తర్వాత నిలువ నీడ, తిరిగేందుకు వాహనం, డబ్బు, , పదవులు, విలాసాలు... ఇలా చెప్పుకుంటూ పోతే ఈ జాబితాకు అంతే ఉండదు. ఇవన్నీ చాలవన్నట్లు ఇప్పుడు వీటితో పాటు ఇతరులతో పోల్చుకుని, వారికంటే గొప్పగా ఉండాలన్న తపనతో, బెంగ పడుతూ లోలోపలే కృంగిపోతున్న వారిని కూడా చూస్తున్నాము. అంటే, మనిషికి ఇక్కడ కరువయ్యింది ఏమిటంటే - తృప్తి !!

తగినంత లేదనే భావన ఎక్కడో బలంగా ఉండడం వల్లే పొరుచేసుకోవాలనే కోరిక అంత బలంగా ఉంటుంది. ప్రస్తుతం మన దగ్గర ఉన్నదాన్నే మనం ఇంకొంచెం ఎక్కువ కావాలనుకుంటున్నాము. అక్కడికి చేరిన క్షణం, మనం ఇంకొంచెం ఎక్కువ కావాలనుకుంటాము ఇంకొంచెం ఇంకొంచెం ఇంకొంచెం. సముద్రంలో అలల్లా, కోరికలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి.

తృప్తికి మించిన ఐశ్వర్యం లేదు- అంటారు. ఎండలో నడుస్తున్నవానికి చల్లని నీడ తృప్తినిస్తుంది. అలానే ఆ స్థితిలో దాహార్తికి చల్లని నీళ్ళు తృప్తి కలిగిస్తుంది. ఆకలితో సతమతమవుతున్నవానికి పట్టెడన్నంతో కడుపు నింపితే ముఖంలో తృప్తి తాండవమాడుతుంది. పరీక్షల్లో విద్యార్థి కృతార్థుడైనా, నిరుద్యోగికి ఉద్యోగం లభించినా, శ్రమనెంచక ఇల్లు కట్టినా, కూతురుకు పెళ్లిచేసినా ఆ వ్యక్తుల ముఖాలలో కనిపించే 'తృప్తి'ని మాటలో వర్ణించలేం.

సంతోషానికి కారణం తృప్తి. అయితే తృప్తి అనే జీవితాదర్శం నిలవాలంటే దాని అర్థం చేసుకొని మన జీవితంలోకి స్వాగతించటం అవసరం. అలా కానప్పుడు, 'తృప్తి' అనే ఆ వస్తువు యాంత్రికంగా నిలచజాలదు. ఏదో ఒకనాడు అది పోతుంది అసంతృప్తినే మిగుల్చుతుంది. కారణం - ఇదంతా భౌతికమైన తృప్తి.

భౌతికంగా మనిషికి లభిస్తున్న తృప్తి మనుష్యు కారణంగా లభిస్తున్నది. ఈ తృప్తి అనిత్యమైనది. ఆశాశ్వతమైనది. భగవంతుడు నాలోనే ఉన్నాడు నాకు ఇంకేమీ తక్కువ లేదు అని భావించినప్పుడు అపరైన తృప్తి, సంతోషం కలుగుతాయి. తక్కువ, ఎక్కువ అన్న భావనలు ఎప్పుడు వస్తాయంటే 'నేను' అన్నీ చెయ్యాలి, సంపాదించాలి అనుకున్నప్పుడు. 'నేను ' అనుకుంటే తృప్తి ఉండదు. అదే భగవంతుడు ఇస్తున్నాడు. అర్హతను బట్టి ఇస్తున్నాడు అనుకుంటే కనుక తృప్తిని ఇస్తుంది.

ఉన్నదానితో, దైవం ఇచ్చినదానితో తృప్తి పడకపోవడం, లేనిదానికోసం పాకులాడడం వల్ల వచ్చిన అనర్థాలు పైవన్నీ ! ఒకరకంగా తెచ్చిపెట్టుకున్న కష్టాలు. ఇలా కష్టాలు పడ్డ ఒక రైతు కథని చెప్పుకుందాము.

ఒక రైతుకు నాలుగు గొర్రెలు, ఒక ఆవు, ఒక కుక్క ఉండేవి. భార్యా, నలుగురు పిల్లలతో ఉన్న ఒక్క పూరిపాక సరిపాక, అశాంతితో అలమటించసాగాడు. ఆ ఊరికి ఒక సాధువు వచ్చేసారు. రైతు ఆ సాధువు వద్దకు వెళ్లి, తనకు ఉన్న ఇల్లు సరిపాడటం లేదని, తనకో దారి చూపమని, విన్నవించుకున్నాడు. సాధువు ఆ రాత్రికి ఆవును ఇంట్లో కట్టేసి, పడుకోమన్నాడు. మర్నాడు రైతు సాధువు వద్దకు వచ్చి, 'స్వామి, రాత్రంతా, ఆవు కూడా ఇంట్లోనే ఉండడంతో అసలు నిద్రపట్టలేదు. ఏం చెయ్యమంటారో సెలవివ్వండి..' అని అడిగాడు. 'ఈ రాత్రికి కుక్కని కూడా ఇంట్లో కట్టెయ్యి, ' అన్నాడు సాధువు. చాలీచాలని చోటులో ఆవు, కుక్క చేరటంతో ఆ జంతువుల అరుపులకు ఆ కుటుంబానికి రాత్రంతా నిద్ర కరువయ్యింది. మర్నాడు సాధువు గొర్రెలు కూడా ఇంట్లో కట్టెయ్యమన్నాడు. రైతు పరిస్థితి దయనీయంగా తయారయ్యింది.

"స్వామి, తమరి అంతరంగం ఏమిటో అసలు బోధపడటంలేదు. నేను చాలా దుఃఖంలో ఉన్నాను," అన్నాడు దిగులుగా.

"నాయనా ! ఇప్పుడు జంతువుల్ని బయట కట్టేసి, ఈ రాత్రి మీ కుటుంబ సభ్యులు మాత్రం పాకలో నిద్రించండి." అన్నాడు సాధువు. ఆ రాత్రి తన పూరిపాకలో నిద్రించిన రైతు ఆనందానికి అవధులు లేవు. తన ఇల్లు తనకు ఎంతో విశాలంగా అనిపించింది. మర్నాడు సాధువును దర్శించుకుని, కృతజ్ఞతలు తెలిపాడు. అప్పుడు సాధువు,

"నాయనా! ఉన్న దాంతో తృప్తి పడేవాడే ఎప్పుడూ సంతోషంగా ఉంటాడు తప్ప, డబ్బు ఉన్నవాడు కాదు. అందులో కూడా సంతోషం అనేది అందరికీ ఉండదు- తృప్తిగా ఎందుకుండాలో అర్థం చేసుకొని, దాన్ని జీవితంలో నిలుపుకోవాలనుకునేవాడికి తప్ప, వేరొకరికి ఆ భాగ్యం ఉండదు. లేని దాని గురించి ఆలోచిస్తూ ఉండే ఉన్నది ఆనందాన్ని ఇవ్వదు. నీవు నా వద్దకు వచ్చేసరికి ఉన్నదే, ఇప్పుడూ నీవద్ద ఉన్నది. కాని, అప్పుడు నీకు ఉన్నవాటి విలువ నీకు తెలీదు. అది తెలియచెప్పాలనే ఇలా చేసాను." అంటూ రైతును దీవించి పంపాడు.

ఆలోచించి చూస్తే, మన స్థితి కూడా రైతు పూర్వ స్థితి వంటిదే ! ఈ రోజు అవసరానికి, విలాసానికి తేడా లేకుండాపోయింది. మనం ఏదైతే కోరుకుంటున్నామో అది లభిస్తుంది, అయినా తృప్తి కలుగదు.

"భక్తుడి యొక్క లక్షణం నిత్య సంతుష్టుడు" అని శ్రీ కృష్ణ భగవానుడు చెబుతారు. నిత్యమూ తృప్తిగా ఉన్నవాడు నా భక్తుడు. అటువంటి భక్తుడు నాకు ప్రీతి పాత్రుడు.

10 ఫలితాల్లో మండల ఉత్తిర్ణత

91 శాతం గత సంవత్సరం కంటే 4శాతం ఎక్కువ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో భీమిలి అర్బన్ రూరల్ మండలాలు 91శాతం ఉత్తిర్ణత సాధించాయి. 2021-22 లో 79శాతం, గత ఏడాది (2022-23) 86.92 శాతం(7 శాతం పెరుగుదల) సాధిస్తే ఈ ఏడాది నుమారు 4శాతం పెరుగుదల తో 91శాతం చేరుకోవడం గమనార్హం ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల నుండి బాలురు బాలికలు మొత్తం 1204 మంది పరీక్షలకు హాజరైతే వారిలో 989మంది కృతార్థులై 82.07శాతం సాధించారు.ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల ఉత్తిర్ణత ను కలుపుకొని మొత్తం 91 శాతం సాధించినట్లు మండల విద్యాశాఖాధికారిణి ఎం శివరాణి తెలిపారు. ఉత్తిర్ణత శాతం వివరాలు జల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు : మజ్జిపేట-97 శాతం, లక్ష్మీపురం-77 శాతం, మజ్జివలస-91 శాతం, తాటితూరు-74 శాతం, ఆమానం-83 శాతం, చిప్పాడ -39 శాతం, తాళ్ళవలస-80 శాతం, చిట్టివలస బాలుర ఉన్నత పాఠశాల-88.03 శాతం, చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాల-90 శాతం, మంగమారి పేట-64 శాతం. జీవీఎంసీ ఉన్నత పాఠశాలలు : రాయపాలెం(భీమిలి)-83 శాతం, నెహ్రూ ఉన్నత పాఠశాల(భీమిలి)-76.38శాతం, పట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాల(భీమిలి)-81 శాతం బి ఆర్ అంబేద్కర్ ఉన్నత పాఠశాల(సంతపేట- చిట్టివలస)-92 శాతం సాధించాయి. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (భీమిలి)-99.99 శాతం, కేజీబీవీ (గొల్లపాలెం) శత శాతం, సెయింట్ ఆప్స్ఉన్నత పాఠశాల(భీమిలి)95 శాతం సాధించాయి. ఈ సందర్భం గా మండల విద్యాశాఖాధికారిణి శివరాణి మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్తిర్ణత పెరగడం అనందంగా ఉందన్నారు. వరుసగా ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాల ల్లో ఉత్తమ ఫలితాలు రావడం గర్వించదగ్గ విషయం అని ఈ సందర్భం గా ఆమె ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల

B. Naimisha Marks: 588

L. Durga Marks: 586

V. Jyothi Marks: 583

M. Trisha Marks: 580

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో భీమిలి అర్బన్, రూరల్ మండలంకు చెందిన పలుపురు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. వీరిలో ఏపీ గురుకుల పాఠశాల(భీమిలి) కి చెందిన నైమిష 588, దుర్గ 586, జ్యోతి 583, త్రిష 580 మార్కులు సాధించారు. లక్ష్మీపురం జడ్ పీ ఉన్నత పాఠశాల నుండి ఎం రాహుల్ 584,చిట్టివలస జల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గిడుతూరి భవాని ప్రసాద్ 583,, మజ్జివలస జడ్ పి నుండి ప్రమీల 570,జీవీఎంసీ నెహ్రూ ఉన్నత పాఠశాల(భీమిలి) నుండి గౌతమ్ రాజు 561, కె ధనుష 554,మజ్జిపేట జడ్ పి నుండి కోరాడ ప్రవల్లిక 560, చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాల నుండి చందక లీలావతి 560,జీవీఎంసీ అంబేద్కర్ ఉన్నత పాఠశాల(సంతపేట - చిట్టివల) నుండి శరణ్య 557 మార్కులు సాధించారు.

కోలాహలం గా కాంగ్రెస్ అభ్యర్థి హాసిని వర్మ నామినేషన్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): కాంగ్రెస్ పార్టీ కి చెందిన భీమిలి నియోజకవర్గ అభ్యర్థి హాసిని వర్మ నామినేషన్ కార్యక్రమం సోమవారం ఎంతో కోలాహలం గా జరిగింది. భీమిలి అనందపురం, పద్మనాభం, మధురవాడ ప్రాంతాలనుండి ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సన్నిహితులు, అభిమానులు భీమిలి మండలం నుండి ఊరేగింపుగా భారీ ర్యాలీ తో బయలు దేరిన హాసిని వర్మ తగరపువలస, బ్యాంక్ కాలనీ, భీమిలి చిన్న బజారు, పెద్ద బజారు, గంట స్థంభం మీదగా ఆర్ డీఓ కార్యాయం కు చేరుకొన్నారు. అనంతరం హాసిని వర్మ తన నామినేషన్ పత్రాన్ని ఆర్ డి ఓ భాస్కర రెడ్డి కి సమర్పించారు. ఆయన తో పాటు హాసిని వర్మ భార్య స్వప్న మరో సెట్ నామినేషన్ ను ఆర్ డి ఓ కు అందజేశారు.

యువనేత సందీప్ 6 వ రోజు ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం యువనేత సందీప్ సెంచరీ క్లబ్ లైన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజు గ్లాస్ గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన తండ్రి వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి ,సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి అయిన శ్రీ భరత్ గారికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, ఆయా ప్రాంతాల్లో ఓటర్లను నేరుగా కలసి కోరారు. ప్రతి గడపకు వెళ్లి దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు . కార్యక్రమంలో స్థానిక జనసేన, టిడిపి ,బిజెపి ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాలలో చోడవరం శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం

విన్నకోట వైష్ణవి - 589

పెద్దెర్ల యువ కీర్తన - 588

చీకటి రాంబాబు - 588

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం పదవ తరగతి పరీక్షల ఫలితాలలో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు స్థానిక శ్రీ విజ్ఞాన్ డైరెక్టర్ ఎం.ఎం. కె.రాజు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలో హాజరైన విద్యార్థులు.128 మంది కాగా అందులో 13 మంది విద్యార్థులకు 580 పైగా మార్కులు సాధించారని 34 మంది విద్యార్థులు 570 పైగా మార్కులు సాధించారని ప్రతి ఇద్దరిలో ఒక విద్యార్థికి 550 పైగా మార్కులు సాధించారని అయన పేర్కొన్నారు గణితం లో 26 మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు సాధించాలని తెలిపారు 128 మందిలో ప్రథమ స్థానంలో విన్నకోట వైష్ణవి. 589. పెద్దెర్ల యువ కీర్తన.588 చీకటి రాంబాబు 588 అత్యధిక మార్కులు సాధించారు. కొట్యాడ కవిత.వారణాసి. అవినాష్. కురసాల గీత శ్రీ. లకు 585 పాఠశాల నుంచి అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఉన్నారని ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులకు. పాఠశాల యాజమాన్యానికి. తల్లి దండ్రులకు. పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన ఆయా విద్యార్థులను ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అభినందించారు.

ముఖ్యమంత్రిని కలిసిన మండల మహిళా ఇంఛార్జి వెంకటలక్ష్మి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా మండల మహిళా ఇంచార్జి పి.వెంకటలక్ష్మి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని లాంఛనంగా కలిశారు. ఈ సందర్భంగా పాయరు నియోజకవర్గ ప్రగతి గురించి వెంకట లక్ష్మి చెప్పారు! పాడేరు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పి.వెంకటలక్ష్మిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా నియమించిన సంగతి తెలిసిందే.

వైసీపీ అభ్యర్థి అవంతికి పార్టీ 'బి' ఫారం అందజేత

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజక వర్గం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అవంతి శ్రీనివాసరావు కు పార్టీ 'బి' ఫారం అందజేసింది. విశాఖ లో సోమవారం జరిగిన కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వై వి సుబ్బారెడ్డి అవంతి కి 'బి' ఫారం అందజేశారు.ఈ సందర్భం గా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భీమిలి లో అవంతి గెలుపు భాయం అని అన్నారు.

చిన్నేబజారులో ఉచిత హెూమియో వైద్య శిబిరం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక చిన్న బజారు వద్ద ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించబడినది. కలిగొట్ల స్వర్గ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 71 వ శిబిరాన్ని ఫౌండేషన్ అధ్యక్షులు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ప్రారంభించారు. శిబిరం లో పాల్గొన్న వైద్యులు టి జగన్నాధరావు, టి జె మోహన్, సిబ్బంది 98 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితం గా మందులను అందజేశారు. కార్యక్రమం లో ఫౌండేషన్ ప్రతినిధులు కె ఎస్ ఎన్ మూర్తి, చంద్రశేఖర్ భానోజిరావు, శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు వి లక్ష్మణరావు, శ్రీనివాసరావు, రాంబాబు, ఎం శంకర్, గంధ రాము, కిషోర్,సాయిరాం, రెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి గంటా కు 'బి' ఫారం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 'బి' ఫారం అందజేశారు. కూటమి అభ్యర్థిగా ఈ నెల 18 నామినేషన్ దాఖలు చేసిన గంటా శ్రీనివాసరావు కు అధిష్టానం పిలుపు మేరకు ఆయన విజయవాడ ఉండవల్లి కి వెళ్లి చంద్రబాబు నాయుడు నివాసం కుఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరంఆదివారం చంద్రబాబు నాయుడు చేతుల మీదగా ' బి' ఫారం అందుకొన్నారు. ' బి'ఫారం లు అందుకున్నవారిలో విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం భరత్, తూర్పు పశ్చిమ, గాజువాక, ఎస్ కోట నియోజక వర్గాల అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణ బాబు,పెతకంశెట్టి గణబాబు, పల్లా శ్రీనివాసరావు, కోళ్ల లలిత కుమారి ఉన్నారు.

వైఎస్ఆర్ సిపి లోకి జనసేన నేత అలివర్ ఆర్ రాయ్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ నియోజక వర్గ నేత,స్థానిక గళ్లరోడ్ వద్ద గల కేథరిన్ విద్యాసంస్థల అధ్యక్షులు ఆలివర్ ఆర్ రాయ్, అధికార వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ఇప్పటి వరకు జనసేన పార్టీ లో ఉన్న ఆయన శనివారం సెందుర్తి నియోజక వర్గం చిన్నయ్యపాలెం కు బస్ యాత్ర ద్వారా వచ్చిన ముఖ్యమంత్రి, వైస్ఆర్ సి పి అధినేత జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకొన్నారు. ఆలివర్ రాయ్ కి పార్టీ కండువా వేసిన జగన్ మోహన్ రెడ్డి ఆయన్ను పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం లో వైసీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వై వి సుబ్బారెడ్డి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి బండారు మాడుగుల అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ఉమ్మడి అభ్యర్థి గా మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ మూర్తి సోమవారం ఆర్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,పీపీజి కుమార్, జనసేన ఇంచార్జి రాయపురెడ్డి కృష్ణ, గవిరెడ్డి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

దాల్చిన చెక్క తేనె మిశ్రమంతో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు..

ఈ వేసవిలో కూల్‌డ్రింక్స్, గోలిసోడా లాంటి పానీయాలు కాకుండా కొత్తగా ఆరోగ్యకరమైన డ్రింక్‌ను ట్రై చేయండి. నిమ్మరసం, చెరుకు రసం, పళ్ల రసాలు కూడా సాధారణమే. అయితే తేనెలో దాల్చిన చెక్క కలుపుకొని తాగితే బాడీని రీఫ్రెష్ మాత్రమే చేయకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ప్రతిఒక్కరి ఇంట్లో వంటగదిలో ఉండే ఈ దాల్చిన చెక్క అందరికీ అందుబాటులో ఉంటుంది. దీని కోసం ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరం కూడా ఏర్పడదు.

బరువు అదుపులో: బరువును తగ్గించడానికి దీనికంటే మంచి డ్రింక్ లేదని చెప్పుకోవచ్చు. గోరువెచ్చని తేనె నీటిలో కొద్దిగా దాల్చిన చెక్కవేసుకొని ప్రతీ రోజు ఉదయాన్నే తాగితే బరువు త్వరగా తగ్గడమే కాకుండా పొట్టచుట్టూ కొవ్వు మాయమవుతుంది.

కొలెస్ట్రాల్ స్థాయి: శరీరంలో కొలస్ట్రాల్ స్థాయిని తగ్గించి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండెను ఆరోగ్యవంతంగా కూడా ఈ డ్రింక్ పుంచుతుందని వైద్యులు కుండబద్దలు కొడుతున్నారు.

శరీరంలో మంట: శరీరంలో మంట వేడిని కూడా ఈ దాల్చినచెక్క, తేనె పానీయం తగ్గిస్తుందని ఆయుర్వేదంతో పాటు ఆధునిక వైద్యులు కూడా చెబుతున్నారు.

చర్మ ఆరోగ్యం: ఇది చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. తేనె దాల్చిన చెక్క పీళ్ల తగినా లేక ఆ మిశ్రమాన్ని అలాగే చర్మంపై రాసుకున్నా చర్మం కాంతివంతమౌతుంది. యాక్నె, చర్మం పగలడం కూడా తగ్గుతుందని సూచిస్తున్నారు.

అల్సర్లు: కడుపులో అల్సర్లు రాకుండా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆసిడిటీ లాంటి ఇతర కడుపు జీర్ణ సమస్యలు ఏవి ఉన్నా ఈ దాల్చినచెక్క తేనె పానీయంతో తొలగిపోతాయి.

ఆరోగ్య సంజీవిని: ప్రతీ రోజు ఓ కప్పు తేనెనీటిలో దాల్చిన చెక్క వేసుకొని ఓ నెలపాటు తాగి ఆ ఫలితాన్ని తెలుసుకోవచ్చు. ఒకేసారి గుండె, చర్మం, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

రోగనిరోధక శక్తి: రోగనిరోధక శక్తిని కూ పెంచే సామర్థ్యం ఈ పానీయానికుంది. హానికరమైన వైరస్‌లను, బ్యాక్టీరియాను నశింపచేసే శక్తి ఈ మిశ్రమానికి ఉంది.

యాంటీ ఆక్సిడెంట్లు: దాల్చిన చెక్క తేనె పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ ఉండడంతో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆరోగ్యసమస్యల నుంచి బయటపడతారాం. శరీరంలో ఏదైనా వాపు తున్న వెంటనే తగ్గిస్తుంది.

హైడ్రేషన్: దాల్చిన చెక్క తేనె మిశ్రమాన్ని తాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. ప్రతీ రోజు ఈ కషాయాన్ని తాగితే మీరు డీహైడ్రేట్ అయ్యే అవకాశమే ఉండదు.

రక్తంలో హెమోగ్లోబిన్ స్థాయి పెరగాలంటే ఇవి తప్పకుండా తినాల్సిందే..

శరీరంలో హెమోగ్లోబిన్ లేకపోతే చాలా అనారోగ్య సమస్యలకు గురవుతారు. ఎర్ర రక్తకణాల్లో ఉండే ఈ ప్రొటీన్‌ను హెమోగ్లోబిన్ అంటాము. రక్త పరీక్షల ద్వారా ఇది రక్తంలో ఎంత స్థాయిలో ఉంది తెలుస్తుంది. వైద్యులు చెబుతున్న లెక్కల ప్రకారం పురుషుల్లో హెమోగ్లోబిన్ స్థాయి 14 నుంచి 18 లోపు, మహిళల్లో 12 నుంచి 16 లోపుండాలి. కొందరికి ఇది చాలా తక్కువ స్థాయిలో 8,9, 6 గా ఉంటుంది. వీరు ఎనీమియాతో బాధపడుతున్నట్లుగా పరిగణించవచ్చు. శరీరంలో మొత్తానికి ఆక్సిజన్‌ను సరఫరా చేసే పనిని హెమోగ్లోబిన్ చేపడుతుంది. హెమోగ్లోబిన్ స్థాయి తక్కువుంటే ఆక్సిజన్ కూడా తక్కువగా అంది బీపీ, అలసట, శ్వాస సంబంధిత సమస్యలకు గురౌతాము.

మందుల ద్వారా కన్నా ఆహారం ద్వారా హెమోగ్లోబిన్ స్థాయిని పెంచుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏ ఆహారం తింటే హెమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

బీట్‌రూట్: బీట్‌రూట్‌లో హెమోగ్లోబిన్ స్థాయిని పెంచే ఐరన్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. పొటాషియం, మెగ్నీషియం, పైబర్, ఫొలిక్ యాసిడ్ లాంటి పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎర్రరక్తకణాల స్థాయిని పెంచుతుంది. కాబట్టి బీట్‌రూట్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి. చిన్న చిన్న ముక్కలుగా కట్‌చేసి జ్యూస్ చేసుకొని అలాగే తాగినా మంచి ఫలితం ఉంటుంది.

నల్ల నువ్వులు: నల్ల నువ్వుల్లో కూడా హెమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేసే పోషకాలు మెండుగా ఉంటాయి. ఇందులో ఐరన్‌తో పాటు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, విటమిన్ ఇ, విటమిన్ బి2, ఫొలేట్ ఉంటాయి. ఈ నల్లనువ్వులను నేరుగానైనా లేక ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు.

పళ్లు: ఐరన్ కంటెంట్ ఉండే పళ్లను తీసుకోవాలి. పుచ్చకాయ, యాపిల్స్, దానిమ్మల్లో ఐరన్‌తో పాటు కాల్షియం, ఫొలిక్ యాసిడ్, ఫైబర్ కంటెంట్ ఉంటాయి. ప్రతీ రోజూ సాయంత్రం, భోజనం తరువాత ఈ పళ్లను తీసుకుంటే శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది.

ఖర్జూరం, ఎండు ద్రాక్ష: ఖర్జూరం ఎండు ద్రాక్షల్లో కూడా ఐరన్ ఉంటుంది. వీటిని ఉదయం లేవగానే పరిగడుపున వీటిని తింటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా ప్రతీ రోజూ తింటే కేవలం కొన్ని వారాల్లోనే హెమోగ్లోబిన్ పెరుగుదలలో మంచి ఫలితం కనిపిస్తుంది.

ఆకుకూరలు: హెమోగ్లోబిన్ స్థాయి త్వరగా పెరగాలంటే రోజూ ఆకుకూరలు తినాల్సిందే. వీటిని ఉడికించి కలిలు చేసుకోవచ్చు లేదంటే కడిగి మిక్సీలో వేసి జ్యూస్‌లుగా కూడా తాగవచ్చు.

గుమ్మడిపండు విత్తనాలు: గుమ్మడి విత్తనాల్లో కూడా ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. వీటిని పాలల్లో బ్రెడ్‌పైన, సలాడ్ పైన వేసుకొని తినవచ్చు. నేరుగా అలాగే తిన్నా కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ విత్తనాలను స్వీట్లపైన వేసి డెకొరేట్ చేస్తారన్న విషయం మనకు తెలిసిందే.

అవిసెన్ని ఇలా తీసుకుంటే బరువు తగ్గడంతో పాటు చాలా లాభాలున్నాయ్..

అవిసెల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ తీసుకుంటే అనేక పోషకాలు శరీరానికి అందుతాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌తో పాటు ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల అవాంఛిత కొలెస్ట్రాల్ కరుగుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. బరువు తగ్గాలను కునేవారికి అవిసెలు చాలా మంచివి.

అవిసెలతో లాభాలు.. అవిసెల్లోని గొప్ప గుణాల కారణంగా వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే మలబద్ధకం దూరమవుతుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. దీంతో పాటు బరువు తగ్గడాని హెల్ప్ అవుతుంది. ఇందులోని గుణాలు స్కిన్, హెయిర్‌కి చాలా మంచిది.

ఫ్లాక్స్ సీడ్ స్మూతీ.. చాలా మందికి ఉదయాన్నే హడావిడిగా ఉంటుంది. బిజిగా ఉన్నప్పుడు బ్రేక్‌ఫాస్ట్ మానేస్తారు. అయితే, దాని బదులు మీరు స్మూతీస్‌ని ట్రై చేయొచ్చు. ఇందుకోసం మీకు నచ్చిన పండ్లని తీసుకుని అందులో పాలు కలిపి కొద్ది అవిసెలని వేసి తీసుకోవడం. ఇందులో ఫైబర్, ప్రొటీన్స్ ఉంటాయి. కాబట్టి, శరీరానికి చాలా లాభాలు ఉన్నాయి.

అవిసెల నీరు.. ఈ నీటిని రాత్రి పడుకునే ముందు తీసుకోవచ్చు. ఇందుకోసం పడుకునే ముందు ఓ గ్లాసు నీటిలో ఓ టీస్పూన్ అవిసెలని వేసి ఉదయాన్నే ఈ నీటిని వడకట్టి తాగొచ్చు.

జీర్ణక్రియ కోసం.. జీర్ణక్రియని మెరుగుపరచడంలో పెరుగు ముందుంటుంది. ఇది మంచి ప్రొబయోటిక్ ఫుడ్. దీనిని తీసుకుంటే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇక ఇందులోని గుణాలను పెంచాలంటే పెరుగులో అవిసెల్ని కలిపి తినాలి. దీనిని స్నాక్‌లా తినొచ్చు. ఈ స్నాక్‌లో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డీలు ఉన్నాయి.

అవిసెగింజల టీ.. ఈ టీని సాధారణ టీలానే చేస్తారు. ఇందుకోసం ఓ గిన్నెలో రెండు గ్లాసు నీటిని తీసుకుని మరిగించండి. అందులో టిటికెడు దాల్చిన చెక్క, 1 టీ స్పూన్ ఫ్లాక్స్ సీడ్ పౌడర్ వేసి ఓ గ్లాసు అయ్యేవరకూ దానిని మరిగించండి. ఇప్పుడు దానిని వడకట్టి అందులో నిమ్మరసం, తేనె వేసి బాగా మిక్స్ చేసి తాగాలి.

కోపాన్ని కంట్రోల్ చేసుకోలేకపోతున్నారా....

తన కోపమే తనకి శత్రువు అంటారు. ఈ కోపంలో వారేం చేస్తారో వారికి తెలియదు. కోపంలో ఏవేవో చేసిన తర్వాత బాధపడతారు. కోపం వల్ల వచ్చే నష్టాని వారు కూడా భరిస్తారు. అలాంటప్పుడు కోపాన్ని ఎలా కంట్రోల్ చేసుకోవాలో తెలియక బాధపడతారు. అలా కాకుండా, కోపాన్ని ఎలా కంట్రోల్ చేసుకోవాలో ఇక్కడ తెలుసుకోండి.

బ్రీథింగ్ వర్కౌట్స్.. కోపంగా అనిపించినప్పుడు ఆ పరిస్థితి నుండి దూరంగా ఉండండి. మనసుని కంట్రోల్ చేసుకోవడానికి బ్రీథింగ్ వర్కౌట్స్ చేయండి. దీని వల్ల చాలా వరకూ కోపం తగ్గుతుంది.

వేరే విషయాల గురించి.. కోపాన్ని కంట్రోల్ చేయడానికి వేరే విషయాల గురించి ఆలోచించండి. మీ మనసు, శరీరానికి రెస్టిని ఇవ్వండి. నిద్రపోవడం, మ్యూజిక్ వినడం వంటి వాటి గురించి ఆలోచించండి.

కోపం రావడానికి కారణం, పరిస్థితులని మర్చిపోయి సమస్యని పరిష్కరించేదుకు ప్రయత్నించండి. కోపం ప్రతీదానికి పరిష్కారం కాదని, అది పరిస్థితిని దిగజార్చుతుందని గుర్తుంచుకోండి.

అలోచించి మాట్లాడడం.. కోపంలో మాట్లాడే విషయాలు తర్వాత పెద్ద నష్టానికి దారితీస్తాయి. కాబట్టి, ఏదైనా వేసేముందు ఆలోచించి నిర్ణయం తీసుకోండి. కోపంలో తప్పులు చేయడం, మాట్లాడడం మానుకోండి. కోపం తర్వాత వచ్చే సమస్యల గురించి ఆలోచిస్తే ముందే కోప్పడకుండా ఉంటారు.

బాధని తెలియజేయడం.. సరిగ్గా ఆలోచించక మీ బాధ గురించి తెలియజేయండి. దీని వల్ల ఎవరికీ ఏం నష్టం జరగకుండా ఉంటుంది. కాబట్టి, ముందే మీ బాధని తెలియజేయండి.

తిట్టడం.. కోపంలో చాలా మంది ఇతరులను తిట్టడం, బూతులు మాట్లాడడం చేస్తుంటారు. అలా చేయడం వల్ల ఆ మాటలు తర్వాత చాలా బాధపెడతాయి. అలా కాకుండా మీకు ఏం అనిపిస్తుందో అది చెప్పే ప్రయత్నం చేయండి. దాని గురించి మీ వివరించి సైలెంట్‌గా ఉండండి.

నవ్వడం.. బాధ, చిరాకు కలిగించే విషయాలు మనకి కోపాన్ని తెప్పిస్తాయి. కాబట్టి, వాటిని హాస్యంతో దూరం చేయండి. నవ్వండి, నవ్వుతూ ఉండండి. అలాంటి వీడియోలు చూడండి. అలీగుడ్, బేక్ ఇట్ ఈజ్ వంటి వర్క్‌ని ఒకటికి రెండు సార్లు గట్టిగా చెప్పండి. లేదా సైలెంట్‌గా సాంగ్స్ వింటూ ఎంజాయ్ చేయండి. దీని వల్ల చాలా వరకూ మనసు రిలాక్స్ అవుతుంది.

నివుణుల సలహ.. ఇన్నిచేసినా, ఏం ప్రయత్నించినా మన కోపాన్ని కంట్రోల్ చేసుకోలేం. అలాంటప్పుడు కచ్చితంగా ఎక్స్‌పర్ట్ సలహా తీసుకోండి. వారు చెప్పినవి ఫాలో అవ్వండి.

ఈ పొడర్ బ్యాగ్స్ తాగితే షుగర్ కంట్రోల్

షుగర్ వ్యాధి. ఈ వ్యాధి వచ్చింది అనగానే తీసుకునే ఆహారంపై అనేక ఆంక్షలు వుంటాయి. నోటికి తాళం వేసుకోవాలేమో అన్నట్లు తయారవుతుంది పరిస్థితి. ఇలే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉత్తమమైన రసాలు కొన్ని వున్నాయి. ఈ జ్యూసలు ఇంట్లనే తాజాగా తయారు చేసుకోవచ్చు. అవేమిట్ తెలుసుకుందాము.

రాత్రిపూట 2 టేబుల్ స్పూన్ల మెంతి విత్తనాలను నానబెట్టి ఆ నీటిని తాగితే బ్లడ్ షుగర్ నియంత్రణలో వుంటుంది.

ఉసిరి, కలబంద రసానికి తేనె, మిరియాలు జోడించి సేవిస్తే ఇన్సులిన్ స్థాయిలు పెరిగి బ్లడ్ షుగర్ స్థాయిలు తగ్గుతాయి.

టేబుల్ స్పూన్ చియా గింజలను, బాటిల్ నీటిలో నానబెట్టి దానిలో నిమ్మకాయ పిండి ఆ రసాన్ని తాగితే మధుమేహం అదుపులో వుంటుంది.

వేడి నీటిలో ఏడెనిమిది తులసి ఆకులు వేసి అందులో కొద్దిగా అల్లం, నిమ్మరసం కలుపుకుని తాగితే షుగర్ కంట్రోల్ అవుతుంది.

మధుమేహాన్ని అదుపులో పెట్టుకునేందుకు ధనియాలు నీరు కూడా దోహదం చేస్తాయి.

పాలకూర, మెంతికూరతో కలిపి చేసే రసం కూడా మధుమేహానికి అద్భుతమైన ఔషధమే.

చక్కెర వేయకుండా తయారుచేసిన టొమాటో రసం మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తం చలువచేయడంకు సహాయపడుతుంది.

బెల్లం, పెరుగు కలుపుకొని తీసుకుంటే ఏమవుతుంది.?

బెల్లం, పెరుగు ఇవి రెండు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఎన్ని ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. అయితే ఈ రెండింటిని కలిపి తీసుకుంటే ఎలా ఉంటుంది.? వినడానికి కాస్త వింతగా ఉంది కదూ! పెరుగు, బెల్లం కలపడం ఏంటని ఆలోచిస్తున్నారు కదూ! అయితే ఈ రెండింటి కాంబినేషన్ ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. పెరుగులో ఉండే కాల్షియం, ఫాస్ఫరస్.. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ ఆరోగ్యాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

రక్తహీనత సమస్యతో బాధపడేవారికి పెరుగు, బెల్లం బెస్ట్ ఆప్షన్‌గా చెపొచ్చు. పెరుగు, బెల్లం రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత సమస్య దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణవ్యవస్థ సరిగా పనిచేయనప్పుడు మలబద్ధకం, కడుపు ఉబ్బరం, వాంతులు ఎక్కువగా కనిపిస్తాయి. పెరుగు, బెల్లం రోజూ తీసుకుంటే జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి కూడా పెరుగు, బెల్లం బెస్ట్ ఆప్షన్ చెప్పొచ్చు. పెరుగు, బెల్లం తినడం వల్ల కడుపు ఎక్కువ సేపు నిండుగా ఉంటుంది. దీంతో సహజంగానే ఆహారం తక్కువగా తీసుకుంటాం. ఇది బరువు తగ్గడంలో ఉపయోగపడుతుంది.

రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు. నిత్యం ఏదో ఒక వ్యాధితో సతమతమయ్యే వారు పెరుగు, బెల్లాన్ని కలిపితీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ కాంబినేషన్ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. జలుబు, దగ్గు వంటి వ్యాధులను దరిచేరకుండా చేస్తుంది.

నెలరోజుల ముందు కనిపించే ఈ లక్షణాలు.. గుండెపోటుకు సూచనలు

ప్రపంచవ్యాప్తంగా హృదయ సంబంధిత వ్యాధులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా భారత్‌లో ఇటీవల గుండెపోటుతో మరణిస్తున్నారు. మారుతోన్న జీవన విధానం, తీసుకుంటున్న ఆహారంలో మార్పుల కారణంగా హృదయ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. పట్టుమని పాతికేళ్లు కూడా నిండకముందే గుండెపోటుతో మరణిస్తుండడం అందరినీ విస్మయానికి గురి చేస్తుంది. అయితే హృదయ సంబంధిత వ్యాధులను సకాలంలో గుర్తిస్తే ప్రాణాలను రక్షించుకోవచ్చని చెబుతున్నారు. గుండెపోటు వచ్చే నెల రోజుల ముందే కొన్ని లక్షణాలు కనిపిస్తాయని అంటున్నారు. ఇంతకీ ఆ లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందే దవడ నొప్పి మొదలవుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో దవడ నొప్పి భరించలేని స్థాయిలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

మెడ నొప్పి కూడా గుండెపోటు ప్రారంభ లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. ఉన్నపలంగా ఒక్కసారిగా మెడలో విపరీతమైన నొప్పి కలిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. మెడనొప్పి తరచుగా వస్తే సాధారణం కాదని గుర్తించాలి.

గుండె పోటుకు భుజం నొప్పి కూడా ముందస్తు లక్షణమని నిపుణులు చెబుతున్నారు. ఎలాంటి కారణం లేకుండా అకస్మాత్తుగా భుజంలో నొప్పి వస్తే వైద్యులను సంప్రదించి సంబంధిత పరీక్షలు చేయించుకోవాలి.

కొన్ని నందర్భాల్లో వెన్ననొప్పి కూడా గుండెపోటుకు ప్రాథమిక లక్షణమని నిపుణులు అంటున్నారు. గుండెపోటుకు చాలా రోజుల ముందు వెన్ననొప్పి వస్తుంది.

గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందు నుంచి ఛాతిలో నొప్పి మొదలవుతుంది. అసిడిటీ వంటి సమస్య లేకుండా ఛాతిలో నొప్పి వస్తే వెంటనే అలర్ట్ అవ్వాలని నిపుణులు చెబుతున్నారు.

వేసవిలో షుగర్ లెవల్స్ పెరగడానికి మధ్య ఉన్న సంబంధం ఏంటి.?

ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం పది గంటలకే భానుడు భగభగమంటున్నాడు. ఇక నమ్మర్‌లో ఎన్ని రకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి. ముఖ్యంగా డీహైడ్రేషన్, బీపీ ఎక్కువగా ఉన్న వారు నమ్మర్‌లో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తుంటారు. అయితే నమ్మర్ మగర్ పేషెంట్స్‌కు కూడా ఇబ్బందికరమేనని మీకు తెలుసా.? నమ్మర్‌లో శరీరంలో మగర్ లెవల్స్ పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

నమ్మర్‌లో మగర్ లెవల్స్ పెరగానికి అసలు కారణం ఏంటి.? ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఎలాంటి చిట్కాలు పాటించాలో ఇప్పుడు తెలుసుకుందాం. దయాబెటిక్ రోగులకు వేసవి కాలం అనేక సవాళ్లను తెస్తుంది. విపరీతమైన వేడి శరీరాని డీహైడ్రేట్ చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే మధుమేహ బాధితులు నమ్మర్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు.

సాధారణంగా నమ్మర్‌లో శరీరంలో త్వరగా డీహైడ్రేషన్‌కు గురవుతుంది. కాబట్టి దాహం వేసినా వేయకపోయినా కచ్చితంగా తగినంత నీరు తాగాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే క్రమంతప్పకుండా మజ్జిగను తీసుకోవాలి. అయితే పండ్ల రసాలు మంచివే అయినా కొన్ని సందర్భాల్లో మగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉంటుందని మర్చిపోకూడదు.

వీలైనంత వరకు నేరుగా ఎండకు తగలకుండా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వీలైనంత వరకు ఉదయం 10లోపు, సాయంత్రం 5 తర్వాతే బయటకు రావాలని సూచిస్తున్నారు. ఎండలో బయటకు వెళ్తే కచ్చితంగా గొడుగు ఉపయోగించాలి. అలాగే కాటన్ దుస్తులను తప్పకుండా ధరించాలి.

వేసవిలో తీసుకునే ఆహారంలో ఏపయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వేయించిన ఆహారానికి దూరంగా ఉండాలి. పండ్లు, కూరగాయలు, చిక్కుళ్లు తీసుకోవడం మంచిది.

ఇక వేసవి కాలంలో బ్లడ్ మగర్ లెవల్స్ ని క్రమంతప్పకుండా చెక్ చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది మీ చక్కెర స్థాయిని పర్యవేక్షించడానికి ఉపయోగపడుతుంది. ఒకవేళ మగర్ లెవల్స్‌లో అసుకోని మార్పులు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి.

వేసవి కాలంలో కూడా లేలికపాటి వ్యాయామం తప్పనిసరి. ఉదయం మరియు సాయంత్రం నడక లేదా యోగా చేయడం ప్రయోజనకరం. అయితే హెవీ ఎక్సర్‌సైజ్‌లు చేయడం మంచిది కాదు. దీనివల్ల డీహైడ్రేషన్ సమస్యల తలెత్తే అవకాశం ఉంటుంది.

రావికోన పంచాయతీ ప్రతిపక్ష పార్టీల నుంచి భారీ ఎత్తున వైసీపీలోకి వలసలు

పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్): :జగనన్నకు మద్దతుగా అమ్మూరువరుసు గ్రామ ప్రజానీకం - స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో ప్రతిపక్ష పార్టీల నుంచి వైసీపీలో చేరిక పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు కి ఘనస్వాగతం పలుకుతున్న విశయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు అండగా నిలిచేందుకు ప్రతిపక్షాల పార్టీల నుంచి పెద్ద ఎత్తున వైసిపి లోకి వలసలు ఊపందుకొనగా నేడు పాయకరావుపేట మండలం, రావికొన పంచాయతీ, అమ్మూరువరుసు గ్రామం నుంచి సచివాలయం కన్వీనర్ ఏ రామకృష్ణ ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరడం జరిగినది. ఎమ్మెల్యే వారందరికీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలుకుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేయాలని పాయకరావుపేట నియోజకవర్గ నుంచి భారీ అధిక్యంతో జగనన్నకు బహుమతిగా అందజేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కూడా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలల కోసం పని చేసే వారినే గెలిపించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బాలల హక్కుల కోసం పాటు పడే వారినే 2024 ఎన్నికలలో గెలిపించాలని నగర వాసులకు బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు బాల ల విజ్ఞప్తి తో కూడిన కర పత్రాన్ని సోమవారం ఫౌండేషన్ ప్రతినిధులుసేవానిపాలెం దరి గల అంబేద్కర్ భవనం.ప్రాంగణం లో వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు తదితరులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.దేశ జనాభా లో బాలు 42.శాతం మంది ఉన్నారు వీరి సమస్య ల ను చర్చించడానికి ప్రతి శాసన సభ. మరియు పార్లమెంట్ సమావేశాల్లో ఒక రోజు కేటాయించాలని...అన్ని పార్టీ లలో బాలల కోసం ప్రత్యేక విభాగాన్ని చేయాలని..బాల ల విద్య..రక్షణ..కోసం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని... విద్య హక్కు చట్టం పూర్తి స్థాయి లో అమలు చేయాలని...బాలల రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక. ను అమలుకు హామి...గ్రామ పంచాయితీ లో బాల ల గామసభా..మరియు బాలలకు 5.ఎకరాల ఆట స్థలం కేటా ఇంచాలి అని విజ్ఞప్తి చేశారు

కార్యక్రమం లో అంబేద్కర్ భవన్ అధ్యక్షులు బొడ్డు కళ్యాణ రావు...డాక్టర్ బాబ్జీ..మధుసూదన రావు.. కృపా రావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి పంచకర్ల పత్రిక సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సోమవారం స్థానిక ఎకోనో హోటల్స్ పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పంచకర్ల మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం 2013లో ఎమ్మెల్యేగా పనిచేసి 3 మండలాల్లో ప్రజల యొక్క కష్టాలను, సమస్యలను పరిష్కరించాలని పార్టీలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు పొందానని మరల ఈ ఎన్నికల్లో మరొక అవకాశం కల్పించి ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే నియోజవర్గ ప్రజలకు మరెన్నో సేవలు చేసే అదృష్టం కల్పించాలని ప్రజలను కోరారు. అలాగే పత్రిక మిత్రులకు అండగా నిలబడి వారి సమస్యలను బాధలను పంచుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన కొన్ని సమస్యలు తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైల జగన్నాథరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, టిడిపి నాయకులు కన్నూరు వెంకట రమణ, బుగిడి రామ గోవిందు , రెడ్డి శ్రీనివాసరావు, చుక్క నాగు, బొడ్డపు అయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

రంగ రంగ వైభవంగా విశాఖ సంస్కృత జనపద సమ్మేళనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏప్రిల్ 21 వ తేదీ ఉదయం 9గంటల నుండి సాయంకాలం అయిదు గంటల వరకు ఒక ఉత్సవ రూపంలో రంగ రంగ వైభవంగా సంస్కృత అభిమానులు అందరూ జరుపుకున్నారు. విశాఖ జిల్లాలోని సంస్కృత భాషాభిమానులు మూడు వందల మందికి పైగా విశాలాక్షి నగర్ లోని బి ఏ కే కళాశాలలో ఈ ఉత్సవం లో పాల్గొన్నారు. సంస్కృత భారతి ద్వారా ఆయోజితమైన ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ కార్యదర్శి శ్రీ పి సోమరాజు, ex mlc pvn madhava, కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషా శ్రీ, డా సామలేటి సునీత, భాగవతుల ట్రస్ట్ కార్యదర్శి భాగవతుల శ్రీ రామ మూర్తి, rss సహ ప్రాంత ప్రచారక్ జగార్జన్ మొదలగు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమం లో సంస్కృత విజ్ఞాన ప్రదర్శన, వస్తు ప్రదర్శన, పుస్తక ప్రదర్శన, యోగ విద్యా ప్రదర్శన, సంస్కృత వస్త్ర ప్రదర్శన(రసాయనములు లేని ఆయుర్వేద వన మూలికల నుండి తీసి అద్దిన రంగులతో చేసిన చేనేత వస్త్రములు), గ్రీష్మ ఋతువులో ఉపయోగ పడే శీతల పానీయాలతో తయారు చేసిన ఆహార ద్రవ్య ప్రదర్శన, మొదలైన విజ్ఞాన ప్రదర్శనలు అందరూ తిలకించారు. సంస్కృత భాష లో చక్కటి హాస్య నాటికలు, నృత్యములు, గీతములతో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమములు ప్రదర్శింప బడ్డాయి. సంస్కృత భారతి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షులు Dr సుందర్ రాజ పెరుమాళ్ గారు మాట్లాడుతూ సంస్కృత భాష వాంగ్మయం లో మానవ స్థితి నుండి దైవ స్థితికి ఎదగడానికి కావలసిన జ్ఞాన సర్వస్వం అంతా ఉందని సంస్కృతం నేర్చుకోవడం ద్వారా మనందరం ఉన్నత స్థితి కి వెళ్ళాలని అన్నారు. ప్రాంత కార్య కారిణి సదస్యులు మహీధర నాగేశ్వరరావు ప్రతి గృహం సంస్కృత గృహంగా మారి విశాఖ నగరాన్ని సంస్కృత నగరంగా మార్చాలి అని పిలుపు నిచ్చారు. PVN మాధవ మాట్లాడుతూ సంస్కృత భాష ను నేర్చుకోవడం ద్వారా మనందరం భారతీయ సనాతన సంస్కృతిని రక్షించుకో వలసిన అవసరం చాలా ఉంది అని చెప్పారు.

సంస్కృత ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీ వావిలాల మురళి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సంస్కృత విద్యను పాఠశాలలో కళాశాలలలో తొలగించడానికి చేస్తున్న ప్రయత్నం ను అడ్డుకొని మన సంస్కృతాన్ని మనమందరం కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

రోజంతా సంస్కృత భారతి కార్యకర్తలు, అభిమానులు ఉత్సవ వాతావరణం లో రంగ రంగ వైభవంగా జనపద సమ్మేళనం జరుపుకున్నారు.

మా గ్రామాభివృద్ధే మాకు ముఖ్యం - అది జోగన్నలతోనే సాధ్యం

పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్): లక్ష్మిపురం పాతవీధి అంతా ఏకమై ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో నేడు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, 150 కుటుంబాలు పైచిలుకు పార్టీలో చేరి మద్దతు తెలియచేత గ్రామాభివృద్ధి తనది బాధ్యత అందరూ కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం పని చేయండి ఎమ్మెల్యేఅలజంగి జోగారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహనెడ్డి నాయకత్వములో గత 5ఏళ్లలో జరిగిన సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రజలందరికీ మేలు చేసిన ఆయన సారథ్యంలో మళ్లీ వచ్చే ఎన్నికలలో వైసీపీ విజయం తథ్యం అని నమ్మి ఇప్పటికే ప్రతిపక్షాల పార్టీల నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ పార్టీలోకి వలసలు పెరిగాయి. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సాధ్యంలో పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను చేసిన తీరుకి నచ్చిన నియోజకవర్గ ప్రజలు అంతా ఏకమై తమ పూర్తి మద్దతును తెలుపుతున్న సందర్భంగా పార్టీలకు అతీతంగా ప్రజా నాయకుడికి మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో నేడు సీతానగరం మండలం పరిధిలో ఉన్న లక్ష్మిపురం గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు అంతా ఏకమై క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని మర్యాద పూర్వకంగా కలుసుకొని తమ గ్రామం అభివృద్ధి కంటే తమకు ఇంకేమీ ముఖ్యం కాదని, ఎవరో కొందరు వారి వ్యక్తిగత స్వార్థం కోసం పక్కదారులు పట్టినా నరే గ్రామం పాతవీధి నుంచి అన్ని కుటుంబాలు ఏకమై తమ గ్రామం అభివృద్ధి ఒక్క వైసీపీ తోనే సాధ్యం అని, మళ్లి వచ్చేది జగనన్న ప్రభుత్వమే అని అందుకు తామంతా కూడా స్థానిక ఎమ్మెల్యే సారథ్యంలో నడిచి ఆయనకు మద్దతుగా నిలుస్తూ మా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని తెలుపుతూ ఎమ్మెల్యే గారి చేతులు మీదుగా పార్టీ కండువా వేసుకుని వైసీపీకి మద్దతుగా నిలవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరంతా కలిసికట్టుగా ఉంది జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కృషి చేయాలని పిలుపు ఇస్తూ మన గ్రామం అభివృద్ధికి నాది పూర్తి బాధ్యత అని భరోసాను ఇవ్వడం జరిగింది.

ఎమ్మెల్యే సమీక్షలో పార్టీలో చేరిన వారిలో ముఖ్యంగా పెరుమాల సత్యం, ఉరాడాన సింహాచలం, ఉరదాన చిన్న, వావిలపల్లి అప్పల నాయుడు, పడాల గంగయ్య, జి అప్పలస్వామి, పి గౌరు, జి రాము, గణేష్, మురళి తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు వారికి చెందిన సుమారుగా 150 పైచిలుకు కుటుంబాలు పార్టీకి మద్దతుగా నిలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుమ్మపల్లి సత్యవతి వెంకటరమణ, ఎంపీటీసీ టి పార్వతి, నియోజకవర్గ సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, పల్లి భాను ప్రకాష్, వైసీపీ నాయకులు చవ్వ సురేష్, చిన్న లక్ష్మణా, అప్పల నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో ఓటరు అవగాహన సదస్సు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ లోని ఏడియల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పడమే కాకుండా ఎన్నికలలో ఓటరు వేసే ఓటు యొక్క ప్రాముఖ్యతను సైతం అందరికీ అర్థమయ్యేలా వివరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర PIB & CBC అదనపు డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తున్న రాజేందర్ చౌదరి మాట్లాడుతూ- మన ప్రజాస్వామ్య దేశంలో దేశాభివృద్ధికి ఓటు చాలా కీలకమని పేర్కొన్నారు. యువకులు బాధ్యతాయుతంగా ఓటు వేయాలని, చిత్తశుద్ధి గల అభ్యర్థులను ఎన్నుకోవాలని, తద్వారా మన దేశాభివృద్ధిని దిశగా నడిపించాలని అక్కడ ఉన్న యువతను కోరారు.

విద్యాపంతులైన వ్యక్తులను వారి ఓటుకు విలువనివ్వమని ప్రోత్సహిస్తూ- దేశ భవిష్యత్తును రూపొందించడానికి యువత రాబోయే ఎన్నికలలో పాల్గొనాలని ఈ సందర్భంగా చౌదరి పిలుపునిచ్చారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తులో పాల్గొనాలని ఆయన దేశంలోని యువతను ప్రేరేపించారు.

కాకినాడ జిల్లాకు 'స్వీప్' నోడల్ అధికారి అయిన శ్రీ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ- ఓటింగ్ ప్రక్రియ ద్వారా నాయకులను ఎంపిక చేయడంలో పౌరుల పాత్రను హైలైట్ చేశారు. ఓటు హక్కుపై విద్యార్థుల్లో తమ సంభాల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

కాకినాడ CBC ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ అయిన శ్రీ. త్రిరామ మూర్తి ఖండాల ఒక ఓటు యొక్క పరివర్తన శక్తి గురించి నొక్కిచెప్పారు. అలాగే ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి భారత ఎన్నికల సంఘం ద్వారా రూపొందించిన సందేశాత్మక చిత్రాలను సైతం ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన వివిధ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డ్ ప్రజెంటేషన్‌లు మరియు ఓటింగ్ గురించి అవగాహన పెంచడానికి CBC నుండి కళాకారులచే సంగీత ప్రదర్శనలు సైతం నిర్వహించారు.

ఈ కార్యక్రమ వేదిక ద్వారా ఐడియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సహా ప్రముఖులు ఓటు ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వాటాదారులు చురుగుగా పాల్గొన్నారు. అందరూ ఓటరు అవగాహన మరియు పౌర భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పైలా బ్రదర్స్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం చిన్నయ్యపాలెం స్టే పాయింట్ వద్ద మేమంతా సిద్ధం బస్ యాత్రలో భాగంగా సీఎం జగన్ ను రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివానరావు,పరవాడ జెడ్పిటిసి & జిల్లా పరిషత్ స్థాండింగ్ కమిటీ సభ్యులు పి ఎన్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

పరవాడలో అధ్య హాస్పిటల్ సేవలు అమోఘం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ నట్ స్టేషన్ వద్ద నిర్మించిన శ్రీ అధ్య హాస్పిటల్ సేవలు అమోఘమని మండల ప్రజలు అంటున్నారు. 24 గంటలు డాక్టర్ బాలకృష్ణ హాస్పటల్స్ అందుబాటులో ఉంటూ రోగులకు సరసమైన ధరలకే వైద్యం అందిస్తున్నారని రోగుల కుటుంబ సభ్యులు తెలిపారు. అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్నట్లు డాక్టర్ తెలియజేశారు. హాస్పిటల్ సిబ్బంది ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ , సమయం పాటిస్తూ సభ్యమంగా మందులను అందిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఆదరణ పొందుతున్న హాస్పిటల్ గా మంచి పేరు తెచ్చుకున్న డాక్టర్ బాలకృష్ణ. మధ్యతరగతి,పేదలకు అందుబాటులో ఉండే విధంగా వైద్యం అందించడం తమ లక్ష్యమని డాక్టర్ తెలిపారు.

విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో శ్రీ భరత్ నామినేషన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జై తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ భరత్ నామినేషన్ కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వార్డు నుంచి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో అంబరాన్ని అంటే సంబరాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ధర్మకర్తలు వార్డు సైనికెంట్లు బారి జన సంద్రహముతో తండోపతండాలుగా జాతర్ల తలపించే విధంగా భారీ జన సమూహంతో వెళ్లి పార్లమెంటు అభ్యర్థి శ్రీ భరత్ గారికి మద్దతు తెలపడం జరిగినది వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ గా శ్రీ భరత్ గారిని గెలిపించి ఆయన ద్వారా విశాఖపట్నం నగరానికి యువతకి ఉపయోగపడే విధంగా ఇండస్ట్రీస్ ఎన్ని రావాలి అలాగే రైల్వే కోచ్ తయారీ కేంద్రం రైల్వ్ జోన్ ఏర్పాటు చేయాలని విశాఖపట్నంలో అలాగే మన ఉత్తరాంధ్ర ఆంధ్రుల హక్కు స్టీల్ ప్లాంట్ ని కాపాడాలని రుషికొండ బీచ్ ని కాపాడాలని విశాఖ ప్రకృతిని వైసిపి నాయకులు నుంచి కాపాడాలని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో 35 వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 24 నుంచి స్కూల్లకు వేసవి సెలవులు ప్రకటించిన సర్కారు

ఏపీ విద్యార్థుల వేసవి సెలవులు ప్రారంభం ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు విద్యార్థులకు సెలవులు ఇస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లలు సెలవుల్లో అమ్మమ్మ ఊరు వెళ్లేందుకు సిద్ధమవుతారు. పరీక్షల ఒత్తిడి నుంచి విముక్తి పొందుతారు. తల్లిదండ్రులకు ఫీజ్ ట్రిప్ గమ్యస్థానాల జాబితా ఇవ్వబడుతుంది. అయితే వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకుని ఏపీకి చెందిన విద్యాశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల కోసం మరో కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ మేరకు పాఠశాలలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం "హాలిడే ఫన్ 2024" పేరుతో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం కింద, విద్యార్థులకు కోచింగ్ క్యాంపులు నిర్వహించడానికి PTE లను కేటాయించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలన్నారు. "ఎ లవ్ రీడింగ్" పేరుతో పాటి నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.

సెలవుల్లో సరదా కార్యక్రమాల అమలుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖాధికారి సురేశ్‌కుమార్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతిలో అమలు చేయాల్సిన అంశాలకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. సరదా కార్యక్రమంలో భాగంగా, సెలవుల్లో క్రీడలు, వృత్తి నైపుణ్యం, సృజనాత్మక కళలు మరియు విద్యార్థుల దాచిన సామర్థ్యాలపై దృష్టి పెట్టాలని సిపార్సు చేసారు. విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంఘాలు కూడా ఇందులోభాగస్వాములు కావాలని ప్రభుత్వం సూచిస్తోంది.

34 వార్డ్ లో ఆలయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ నియోజకవర్గం 34 వార్డ , కొబ్బరి తోట, ఎస్.వి. పి నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 16 వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమంను శ్రీ శ్రీ పార్వతీపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గారు వినాయక స్వామివారి దర్శనం, అనంతరం మహా అన్నదాన ప్రసాదం భక్తులకు స్వయంగా కాసేపు వడ్డించారు. ఈ సందర్భంగా వంశీమాట్లాడుతూ స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించుకుందాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నాయి. జీవీఎంసీ 38వ వార్డులో సోమవారం జనసేన నుండి వైసీపీలో చేరిన మూగి శ్రీనివాసరావు తో కలిసి దక్షిణ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. వార్డు అధ్యక్షుడు నవ్వాసిరావు ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ నుండి ప్రచారాన్ని ప్రారంభించి సోల్జర్ పేట, పప్పుల వీధి, హుకం వారి వీధి, గాజుల వీధి, గంగా బత్తుల వారి వీధి, బొబ్బిలి వారి వీధి, మునల కంటి వారి వీధి, చింతకాయల వారి వీధి టౌన్ హాల్ ప్రాంతాలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రెండు ఓట్లలో ఒకటి తనకు, మరొకటి మన మత్స్యకార తొబుట్టువు బొత్స ఝాన్సీలను మెజార్టీ తో గెలిపించుకోవడానికి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ 38వ వార్డులో ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులకు చెందిన వృత్తి సమస్యలతో పాటు, పేదలున్నారన్నారు. మత్స్యకారులలో 95శాతం వాడబలిజలు ఉన్నారన్నారు. తోట బంధువుడిగా ఈ ప్రాంతంలో వరుస పెట్టి పిలిచే ప్రజలు తనని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దక్షిణంలో వారు వన్ సైడ్ మాత్రమేనని, అన్ని వార్డులలో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతున్న అన్నారు. నిన్న సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం బస్సు యాత్ర కి మా దక్షిణ శ్రేణులు ఆయా వార్డుల నుండి సుమారు 20వేల మంది జనహృదయనేతను చూసేందుకు ఎగబడ్డారన్నారు. ఆయన ను చూసిన క్షణం రెట్టింపు ఉత్సాహంతో వైసీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో పలువురి సంభాల నేతలు వైసిపి లో చేరారు. వాసుపల్లి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఏదైనా దక్షిణంలో గెలుపు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుతామని వెల్లడించారు.

38వ వార్డు ప్రచారంలో జెహరా వెంకటరత్నం, ఉమ్మడి సుధా, ఆలయ చైర్మన్ కోసూరు వాసు, సుజాత, బుర్ర కొండబాబు, సాపిరెడ్డి అరుణ, పెదబాబు, గురజాపు రవి, బల్లి శిను, పట్టా స్వామి, ఉమ్మడి వంశీకృష్ణ, వాడ మొదుల దిలీప్, నరేష్, చిన్ని కృష్ణ, ఆదిత్య తదితరులు ఉన్నారు.

వాసుపల్లిది... సిపార్సులే లేని పేదల పాలన: మూగి శ్రీనివాసరావు

వాసుపల్లితో పాతికేళ్ల పరిచయం ఉందని, ఆయన నిజాయితీ రాజకీయాలు, సిపార్సులు లేని పేదలపాలన దక్షిణంలో వైయస్ఆర్సీపీ అఖండ మెజార్టీ సాధిస్తుందని జనసేన నుండి వైసీపీలో చేరిన మూగి శ్రీనివాస్ రావు అన్నారు.

ఆర్థిక నేరగాడు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాటలు నమ్మొద్దని దక్షిణ ప్రజలను కోరారు. నిత్యం అందుబాటులో ఉండే ప్రజల సమస్యలకు పరిష్కారంచే వాసుపల్లి గణేష్ కుమార్ సారధ్యంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి నమక్కంలో వైసిపి లో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇకపై వైసీపీ ప్రభుత్వం గెలుపే లక్ష్యంగా దక్షిణలో వాసుపల్లి గణేష్ కుమార్ ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కి అఖండ మెజార్టీ తీసుకొస్తామని మూగి శ్రీనివాసరావు తెలిపారు.

పద్మశాలి - దేవాంగులతో కొణతాల ఆత్మీయ సమావేశం

క్లాస్ వార్ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వెనుకబడిన తరగతులకు చేసింది ఏంటో చెప్పాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో సన్ కాజిల్ హోటల్ నందు పద్మశాలి దేవాంగుల చేనేత సమాజ సభ్యులతో కొణతాల ఆత్మీయ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ , ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ , మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ , టిడిపి జల్లా అర్గనైజింగ్ సెక్రటరీ దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కరించాలని కోరారు. వారిని ఉద్దేశించి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి ఏ ఒక్క మాట నిలబెట్టుకోలేదు నరి కదా ఇచ్చునట్టువంటి హామీలను కూడా నెరవేర్చిన దాఖలాలు ఎక్కడా కనిపించలేదని ముఖ్యంగా వెనుకబడిన తరగతుల ప్రతినిధిగా క్లాస్ వారు జరుగుతున్నదని చెబుతున్నాడు నిజంగా పేదలకి ధనవంతులకి జరుగుతున్న క్లాస్ వారే కానీ ఆయన ఏదైతే పేదవాడు అనుకుంటున్నాడో పేదవాడు కాదు దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి అని ఒక్క మద్యం వ్యాపారం లోనే ఆయన బినామీ కంపెనీల పేర్లతో సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తున్నాడు క్లాస్ వారు అనుకుంటే గనక వెనుకబడిన తరగతులకు ఆయన చేసింది ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల ముందు చేనేత కార్మికులకు మగ్గాలిచ్చి రుణాలు ఇచ్చి ఆదుకోవలిపోస్తామని తెలిపిన వ్యక్తి కనీసం 20 శాతం మంది కూడా చేయూతనిచ్చిన పాపాన్ని పోలేదని అన్నారు. గతంలోనైతే చేనేత కార్మికులు తయారు చేసినటువంటి బట్టలను ప్రభుత్వ ఉద్యోగులకు స్కూల్ పిల్లలకు ఆప్కో నంస్థ ప్రభుత్వం తీసుకునేది వాటిని నిర్వ్యం చేసేసారు. మళ్లీ మనకి పూర్వ రోజులు రావాలంటే మన వృత్తికి ప్రాధాన్యత ఇచ్చేటటువంటి వ్యక్తులు అధికారులకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మీరు చేస్తున్న మగ్గాలను ఆదోని ఆధునికరించి వర్క్ షెడ్లను డెవలప్ చేసి కరెంట్ లో రిబేట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని గతంలో ఏ విధంగా అయితే కార్యక్రమాలు జరిగాయో అదే విధంగా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ వాటన్నింటిని పునరుద్ధించుకుందామని అన్నారు. అలాగే నేను రాజకీయాలలో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈరోజు వరకు కూడా పూర్తి చేనేత కాది వస్త్రాలనే వాడుతున్నానని ప్యూర్ కాటన్ వస్త్రాలు వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని ఈ వస్త్రం ఏటువంటి వాతావరణంలకైనా అనుకూలంగా ఉంటాయని రాబోయే రోజుల్లో అందరూ ఖాదీ వస్త్రాలు వాడే వాడాలని అలాగే అనకాపల్లి జల్లా అయిన సందర్భంగా జల్లా హెడ్ క్వార్టర్ లో ప్రతి సామాజిక వర్గానికి సామాజిక భవనాలు ఉండాలని అందులో భాగంగా ఒక ఎకరా స్థలంలో కోటి రూపాయలతో ఒక సామాజిక భవనాన్ని నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఈ కోటం ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేయడానికి కేంద్రంలో నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని అలాగే ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ కి కమలం పువ్వు పై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘ అధ్యక్షులు పప్పు రాజారావు , ఆల్ ఇండియా మాజీ ఖాదీ బోర్డు మెంబర్ బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు , పట్టణ పద్మశాలి సంఘ కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు , మిత్తి పాటి గోపాలరావు , తప్పన అప్పారావు , అనకాపల్లి పద్మశాలి , దేవాంగుల సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో శ్రీ చైతన్యే విద్యార్థుల ప్రభంజనం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పదవ తరగతి 2024 ఫలితాలలో యలమంచిలి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ రిషికేష్ దాస్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు 591 మార్కులతో అరేపు మణి అక్షర టాప్ ఫస్ట్ సాధించగా 590 మార్కులతో మండా శ్రీరామ్ ద్వితీయ స్థానంలో నిలిచారు.వీరితో పాటుగా 550 మార్కులు 40 మంది,500 మార్కులు72 మంది సాధించినట్లు ఆయన తెలియజేశారు.కాగా టాప్ ఫస్ట్ సాధించిన అరేపు మణి అక్షరతో పాటుగా అందరి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల ఏ.జి.ఎం సురేష్ ఆర్ ఐ రమణ, ఏ సి ఓ వెంకటరమణ,డీన్ దత్తు అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, ఏవో ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.టాప్ ఫస్ట్ సాధించిన అక్షర తండ్రి మున్సిపల్ వైస్ ఛైర్మన్ అరేపు నాగ ఈశ్వర త్రినాథ్ గుప్తా,తల్లి కాశి అన్నపూర్ణను స్థానిక నాయకులు, పలువురు అభినందించారు.

సాయంకాలం సాగర తీరం

ఆ ప్రదేశంలో అంత ఆకర్షణ శక్తి ఏముంది? సాయంకాలం అయిందంటే చాలు అందరికీ వయోభేదం లేకుండా ఆ ప్రదేశానికి వెళ్లాలని మనసు పీకుతుంది. ఒక్కసారి వెళ్ళిన తర్వాత అక్కడ ఏముందో తెలిసిపోతుంది కానీ మాటిమాటికి అదే ప్రదేశం వెళ్లాలని అనుకుంటారు. అంత సమ్మోహన శక్తి ఏముంది అక్కడకు మనమ్ వెళ్లి చూద్దాం.

నడుచుకుంటూ వెళితే కాళ్లు కూరుకుపోయే ఇసుక, తీరానికి అలుపు సొలుపు లేకుండా కొట్టుకొచ్చే కెరటాలు ,ఏది తనలో దాచుకోకుండా ఒడ్డు మీదకి విసిరేసే ఆ సముద్రుడు , అది మంచి నరుకో తెలియదు మాయ నరుకో తెలియదు అయినా ఎక్కడినుంచో విదేశాల నుంచి నరుకు మోసుకుని నాలుగు రోజులపాటు ఆ బరువు బాధ్యతలు దింపుకోవడానికి అక్కడ సముద్రంలో రెస్ట్ తీసుకునే పెద్ద పెద్ద పడవలు, మన నరుకు విదేశాలకు రుచి చూపించడానికి తీసుకుపోయే పెద్ద పెద్ద పడవలు ,నిండుగా పడేళ్ళ కూడా ఉండవు అయినా ప్రభుకు సమరంలో పాట్లు పడే పిల్లవాడు చిన్న పడవ నడుపుతూ వలలో చిక్కే చేప కోసం కెరటాలకు ఎదురు తిరుగుతున్న దృశ్యం, కొంతమంది ఆ నీళ్లలో జలకాలాడే నన్నివేశం.

అరుపులు గోలలు తలలు కేకలు ఒకటేమిటి అది ఒక పెద్ద మార్కెట్ లా ఉంటుంది .ఎవరి మాట ఎవరికీ వినపడదు. భూభాగంలో మూడు వంతులు జలమే ఆక్రమించుకుంటిద. అయినా మనిషికి దాహం తీరటం లేదు ఎందుకు? .పాపి అన్ని నీళ్లు ఉన్నాయి కదా దొరికుపోళ్లతో దాహం తీర్చుకుందాం అంటే అబ్బా ఉప్పు కషాయం.

ఉప్పు నీళ్లు ఉండేనేం ఆ నముద్రుడు మనకు ఒక దేవత. పంచభూతాల్లో నీరు ఒకటి కదా. పంచభూతాలన్నీ పరోపకారార్థం ఇదం శరీరం అంటూ మనకి ఆదర్శం నేర్పిన మహామార్తులు. పుణ్యతిథులలో నాల్ మూడుముసకలు వేస్తే పుణ్యం ఇస్తాను కానీ నీళ్ళతో మీరు గొంతు తడుపుకోలేరు అంటాడు నముద్రుడు.

ఇంకా అక్కడికి వచ్చేవాళ్ళు వయసు మళ్ళిన వాళ్ళు, వయసులో ఉన్నవాళ్లు , వయసు ఎంతో తమకు తెలియని వాళ్ళు ,కారు మీద దిగిన వాళ్ళు, కాలినడకన వచ్చిన వాళ్ళు, రెండు చక్రాల బళ్ళ మీద వచ్చిన వాళ్ళు, అన్ని రకాల వాళ్లు ఉంటారు. ఇక్కడేమీ టిక్కెట్ వసూలు చేయరుగా. అందుకే అక్కడికి పరిగిడుతుంటారు సాయంకాలం పూట సేద తీరుతుంటారు

అక్కడికి వెళ్లిన తర్వాత ఏం చేయాలి? కొంతమందికి అది వాకింగ్ చేయడానికి అడ్డా. వయసు మళ్ళిన వాళ్ళకి ఆ బెంచ్ మీద కూర్చుని గత స్మృతులు నెమరు వేసుకోవడానికి ఒక సుందర ప్రదేశం.వయసులో ఉన్నవాళ్లు ఇసుకలో పరిగెడుతూ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ గాలిలో తేలిపోతూ ఆనందంగా ఫోటోలు తీసుకుంటూ వీడియోలు తీసుకుంటూ కాలక్షేపం చేసే ప్రదేశం. ప్రేమ పుట్టేది అక్కడే, వికసించిన ప్రేమకు రూపు దొరికేది అక్కడే.

తమకు తెలిసిందల్లా ఒకటే ఆ వయసు వారికి, కనబడిందల్లా కొనమని అడగడం ,ఇసుకలో పరుగులెత్తడం, నముద్రంలో స్నానం చేస్తానని సేచి పెట్టడం అయినా అమ్మ చెయ్యి వదిలిపెట్టకుండా గట్టిగా పట్టుకుని నాలుగు కళ్ళతో పిల్లను మానుకుంటూ కాలక్షేపం చేసే ప్రదేశం. ఆ ఇసుకలో అందంగా కట్టుకున్న ఇళ్ళు ఒక్కసారి నముద్ర కెరటాల తాకిడికి కూలిపోయినప్పుడు ఆ పిల్లల కళ్ళలో కన్నీళ్లు చూసి తల్లదిల్లిపోయే తల్లితండ్రులు తిరిగే ప్రదేశం.

కుంభవృష్టి కురిస్తే తప్పితే అన్ని కాలాల్లోనూ ఆ తీరానికి తప్పనిసరిగా చేరుకుంటారు.మరి మనుషులకి నముద్ర తీరం ఆనందం ఇస్తోందని చెప్పుకుంటూ వస్తున్నాం మరి దేవుడికి కూడా నేను సహాయం చేశాను అంటూ గర్వంగా చెప్పుకుంటూ వస్తాడు నముద్రుడు.

మరి ఏమిటని ప్రశ్నించుకుంటే రావణుడు ఎత్తుకుపోయిన సీతాదేవి నీ అన్వేషించే నమయంలో హనుమంతుడికి రాముడికి కూడా నేను ఎంతో సహాయం చేశాను అంటాడు. అనలు ప్రతి పురాణం నముద్రుడు లేకుండా ఎలా ఉంటుంది.

అయితే నముద్రతీరం ఒక ఆహ్లాదం ఇచ్చే ప్రదేశమేనా కాదు మా ప్రభుకుకి కూడా అదే ఆధారం అని చాలామంది గర్వంగా చెప్పుకుంటారు. నముద్రం ఇన్ని ఉప్పునీళ్లను తన గర్భంలో దాచుకుని మనం తినే ఆహార పదార్థాలు చప్పగా లేకుండా నాలుగు ఉప్పు రాళ్ళను తయారుచేసి ఇస్తోంది

మరి ఉప్పు రాళ్లనే కాకుండా జల నంపద ఎంతో తన గర్భంలో దాచుకుని మాంసాహారులకి ఆహారాన్ని, ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తోంది. వెస్ట్ వారికి వేస్ట్‌లై ఆనందాన్నిస్తోంది. ఆ అగాధంలో జల నిధులు ఎన్నో. మేధస్సు పెరిగిన మానవుడు నముద్రం అడుగు నుంచి ఇంధనం తీసి అన్ని రకాల వాహనాలకి ప్రాణం తెచ్చి ముందుకు నడిపిస్తున్నారు. ఆ ఇంధనమే మాకు ధనం అంటోంది ప్రభుత్వం.

నముద్రంలో ఎగిసిపడే కెరటాలని చూసి అందరికీ ఉత్సాహం వచ్చిన అందులో ఎంతో జీవక నత్యం ఉంది. ఎంతో ఉధృతంగా ముందుకు వచ్చే కెరటాలు మళ్లీ అలాగే వెనక్కకు వెళ్ళిపోతాయి. అవి మన జీవితంలో వచ్చే కష్ట నుఖాలలో నమానం. తన కడుపులో ఎన్ని బడబాగ్నిలున్న నముద్రం తరతరాలుగా అలా సాగిపోతూనే ఉంది.

అందే మనిషి ఎన్ని కష్టనష్టాలు ఉన్నా ధైర్యంగా ముందుకు సాగిపోవడం నేర్చుకోవాలి. ఆవైర్యపడి ఆ నముద్రమే దిక్కుని అనుకోకూడదు.

ఎప్పుడూ కెరటాల హోరుతో చాలా హుషారుగా ఉండే సాగరపు ఘోష బూదిదలో పోసిన పన్నీరు. ఆర్భాటారు కానీ తీర్చేవారు కానీ ఉండరు. అయినా కానీ సాగరం తన ప్రయత్నం ఆపదు .ఇదే మానవజాతికి మంచి స్ఫూర్తి. అయినా సాగర ఘోష ఒక స్వర కారుడికి స్వరమై నంది పతకం సంపాదించి పెట్టింది.

ఒక మహాకవి కావ్యానికి పేరుగా నిలిచి పద్మశ్రీ అవార్డు సంపాదించి పెట్టింది. తన జీవిత చరిత్ర కాకపోయినా

ఒక గొప్ప దర్శకుడు తీసిన సాంఘిక చిత్రానికి పేరుగా నిలిచింది.

విదేశాల నుండి నరుకులు మోసుకొచ్చి, మళ్ళీ మన దేశం నుండి నరుకు తీసుకుపోయే పెద్దపెద్ద పడవలకు ఈ నముద్రం ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా దేశ రక్షణకి యుద్ధ నౌకలను కూడా నడిపించి దేశ రక్షణలో కీలక పాత్ర వహిస్తోంది. ఎక్కే నరుకు దిగే నరుకులలో విదేశీ మారక ద్రవ్యాన్ని ప్రభుత్వానికి సంపాదించి పెట్టడమే కాకుండా దేశ ఆర్థిక అభివృద్ధిలో ఒక ముఖ్య పాత్ర వహిస్తోంది ఆ నీలిరంగు నముద్రం.

విదేశాలకు వెళ్లాలంటే అందరికి ఇష్టమే. అలాగే విహారయాత్రలు కూడా వెళ్లాలంటే అందరికీ నరదా. నుదూర తీరాలలో ఉన్న విహారయాత్రలకు విదేశాలకి వెళ్లాలంటే గాల్లో నడిచే విమానం ఎక్క వచ్చు. విమాన ప్రయాణం ఖరుచులో కూడుకున్నది. మరి కొంతమందికి విమాన ప్రయాణం అంటే భయం.

నీటిపై నడిచే నౌకలలో కూడా ప్రయాణం చేసి గమ్యం చేరవచ్చు. ప్రయాణపు ఖరుచు తక్కువ. అందుకే విదేశస్థుడైన వాస్కోడిగామా కి ప్రతిరోజు మనం చేసుకోవాలి ఒక నమస్కారం

ఇది అందరికీ తెలిసిన విషయమే.

ఏమిటబ్బా అక్కడ ఏదో నందడిగా ఉంది. చుట్టూ జనం కూడా ఉన్నారు. రక్షకబటులు చాలామంది ఉన్నారు. ఆ ఇసుకలో ఒక జంట అటు నుంచి ఇటు పరిగెడుతున్నారు. ముందు ఏదో ఒక యంత్రాన్ని తోసుకొని కొంతమంది ముందుకు వెళ్తున్నారు. ఇంతకీ ఏమిటా నందడి. అందరికీ తెలుసు. ప్రతి సినిమాలోను ఈ నముద్ర తీరం మీద ఒక దృశ్యం చేయకుండా ఉండరు. తరతరాలుగా సినిమా షూటింగ్ లకి సాగర తీరం ఒక అడ్డా. ఆ నీలిరంగు నముద్రాన్ని వివిధ ఫ్రేములలో బంధించి అందమైన చిత్రాన్ని తీయడం ఆ కెమెరామెన్ ప్రతిభకు నిదర్శనం. రోజు చూసే నముద్రమే అయినా ఆ అందమైన కెమెరాలో దృశ్యం చిత్రీకరిస్తే నరికొత్త అందం తో నముద్ర తీరం కనిపిస్తుంది. ఒక అందమైన షాట్ తీసి మన హార్ట్ బీటోసే దర్శకులు చాలామంది ఉన్నారు.ఎంతమంది దర్శకులు ఎన్ని రకాల నన్నివేశాలను ఇక్కడ చిత్రీకరించారో లెక్కలేదు.

చూద్దామని చాలా అందంగా కనిపించే ఈ నముద్రం మనను కూడా చాలా ఏకాలం. ఎంతోమందిని తన ఒడ్డున చోటు ఇచ్చి ఇంత ఉపాధి కల్పిస్తోంది. పట్టుమని పదిహేళ్లు ఉండవు. పంచ కళ్యాణి మీద స్వారీ చేయిస్తానంటాడు. వయసు అయిపోయాక ఈ గుర్రాన్ని యజమాని దగ్గర అయిన కాడికి కొనుక్కుని నముద్ర తీరంలో ఈ చివర నుంచి ఆ చివరికి గుర్రం మీద స్వారీ చేయించి ఆ నవారీకి డబ్బు వనూలు చేనుకుని పొట్ట పొనుకునే ఈ బుదతడికి ఇంత బుమ్మ పెడుతోంది ఆ నాగర తీరం. వయసు అయిపోయిన తర్వాత హాయిగా యజమాని చేతుల్లో కన్నుమూయి వలసిన గుర్రం తలరాత కారణంగా ఈ విధంగా కాళ్లు ముందుకు నాగనున్న ఇనకలో అడుగు వేయలేక వేస్తూ తన బ్రతుకు గడుపుకుంటూ వస్తూ ఉంది.

నీటి బుడగ లాంటిది జీవితం అంటారు. అయినా జీవితం గదవాలంటే ఏదో ఒక ఉపాధి ఉండాలి కదా. ఆ బుడగ లాంటి జీవితాన్ని గదపడం కోసం రంగురంగుల బుడగలు అమ్మే పోరడు ఆ తీరంలో అటు ఇటు తిరుగుతూ ఉంటాడు. అందరికీ నాగర తీరం ఆనందాన్ని ఇస్తుంటే ఈ బుడతడికి నాగర తీరం ఉపాధికి దారి చూపిస్తోంది. షావుకారు దగ్గర నరుకు అప్పు తీసుకుని నాయంకాలానికి అప్పు తీర్చకపోతే బ్రతుకు బుడగలా నేలిపోతుంది. ఇది వాడి బ్రతుకు విచిత్రం. ఇలాంటి చిత్ర విచిత్రాలు ఎన్నో చూస్తూ నముద్రుడు ఎల్లవుడూ ఉత్సాహంగా ఉరకలు వేస్తూనే ఉంటాడు. అదే మనకు ఆదర్శం.

బైపాస్ కి బజాని అంటూ ఒక తట్టలో బజానీలు పెట్టుకుని 60 ఏళ్ళు వచ్చిన తల పండిపోయిన ఆ నాగర తీరంలో బ్రతుకు వెళ్ల తీసే ముసలమ్మకి కూడా అది బ్రతుకుతెరువు అడ్డా. గుప్పెడు బజానీలు అమ్మితే లాభం ఎంత వస్తుందో తెలియదు గానీ ఆ బ్రతుకుతెరువునే నమ్ముకుంది ఆ ముసలమ్మ. మరి ఆ నాగర తీరమే ఎందుకు ఎంచుకుంది. దానికి ఒక కారణం కూడా ఉంటుంది రోజు నాయంకాలం పూట ఎక్కువ జనం అక్కడికే వస్తారు అంతేకాదు బయట రోడ్డు పక్కన కూర్చుంటే మామూళ్ల బెడద. నిజానికి ఆకలేసి కాదు ఆ ముసలమ్మ చెప్పినట్లుగా ఆ ఇసుకలో నడుస్తూ చేతిలోని పొట్టంలోని బజానీలు కానీ వేరుశనగ గుళ్ళు తింటూ కబుర్లు చెప్పుకుంటూ ఉండే కాలమే తెలియదు. అది ఒక అలవాటు. ఏది ఏమైనా ముసలమ్మ లాంటి వాళ్ళకే కడుపు నింపుతోంది.

ఆ మూలగా ఉన్న అద్దాల బండి దగ్గర జోరుగా నాగుతోంది పిడత కందిపప్పు వ్యాపారం. బండి చుట్టూ జనం. జనం లేకపోతే వాడి బ్రతుకు బేజారు. రంగురంగుల అద్దాల నుంచి ముడినరుకు అంతా తొంగి చూస్తూ, తయారైన నరుకు అందరికీ నోరు ఊరిస్తూ అయస్కాంతంల్లా తన చుట్టూ తిప్పుకుంటుంది. పాలు తాగే పసి పిల్లవాడు తప్ప అన్ని వయసుల వారిని ఆకర్షిస్తోంది. ఎప్పుడూ తన నరుకు రుచి చూడకపోయినా అందరికీ ఆ బండి వాడు చకచకా పది రూపాయలకే స్టేట్స్ అమ్మతాన్ని పంచి ఇస్తాడు. ఆ బండి వాడి బ్రతుకు చక్రం అంతా ఈ చాట్ బండి చక్రాలు ముందుకు నాగితేనే. ఇలా నాగర తీరంలో బ్రతుకు చిత్రవిచిత్రాలు ఎన్నో.

ఎంతోమందిని దగ్గర చేసుకుని బ్రతుకు బండి నాగడానికి నహాయపడుతున్న నాగరాన్ని అన్నపూర్ణ అంటే తొప్పేముంది.

ఇంతవరకు బ్రతుకుతెరువు దారి చూపించే కొణంల్లో నముద్రాన్ని చూసిన అమ్మాయికి మరింత అందం తెచ్చే ముత్యాలు మన నముద్రగర్భంలోనే దొరుకుతాయని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆ మధ్య ముత్యాలు ఎక్కడ దొరుకుతాయి అంటే భాగ్యనగర్ లోని చార్మినార్ దగ్గర దొరుకుతాయని నమాధానం విని నవ్వుకున్నాము. ఇనుకలో నడుస్తుంటే కాలికి తగిలిన నముద్ర అపురూప నంపద గవ్వలు ఆల్చిప్పలు ఇంటికి మోసుకొచ్చి గవ్వలతో గుమ్మాలకు అందమైన దండలు తయారు చేసి మురిపిపోతుంది అమ్మ. మరి ఎంత పెద్ద మామిడికాయ తొక్కనైన ఒలిచి గర్వపడుతుంది ఆల్చిప్ప.

ఇలా సాగర తీర విహారం జనులకి కలగచేస్తోంది మానసిక ఉల్లానం. ప్రస్తుతం మనవాళ్ళకి కావలసిన ఇంధనం అదే. ఉప్పు నీళ్లు అయితే నేం పదిమందికి సాగరం చేస్తోంది మహోపకారం.



రవన మధునాపంతుల
చిట్టి వెంకట సుబ్బారావు
కాకినాడ 9491792279

పశ్చిమలో ఆడారి జోష్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మేము సిద్ధం బస్సుయాత్ర రోడ్ షో తో నియోజకవర్గం కార్యకర్తల్లో జోష్ పెరిగింది. ప్రజలు ఉత్సాహంగా పాల్గొనగా, కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం పెరిగినట్లయింది. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి నియోజకవర్గంలో సానుకూల పవనాలు ఇప్పటికే ఉండగా, సీఎం బస్సు యాత్రతో మరింత అనుకూలత పెరిగింది. దీనితో వైసీపీ నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. ఆడారి ఆనంద్ కుమార్ విశాఖ డైరీ చైర్మన్ గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించగా, ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గం సమన్వయ కర్త గా బాధ్యతలు అప్పగించిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఈ క్రమంలోనే ప్రజలకి దగ్గరయ్యారు. 265 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టిన ఆడారి ఆనంద్ కుమార్, సొంత నిధులు ఖర్చు చేసి, అవసరమైన వారికి పెన్షన్ లు, విద్య, వైద్యానికి సంబందించి సాయం అందించారు. గత రెండున్నరేళ్ల నుంచి నియోజకవర్గంలో రోడ్లు, కాలువలు, తాగునీటి, కొండవాలు ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ నిర్మాణాలు వంటి పనులు చేపట్టారు. దీనితో ఆడారి కి నియోజకవర్గంలో ఇమేజ్ పెరిగింది. సేవ చేసే నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. పిలిస్తే పలికే నేత కే తమ మద్దతు అని బహిరంగంగా చెబుతున్నా రంటే, నియోజకవర్గంలో ఆడారికి ఉన్న వేవ్ ఎలా ఉందో అర్థమైపోతుంది.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే :

నామినేషన్ పదవితోనే చాలా అభివృద్ధి పనులు చేపట్టిన ఆడారి ఆనంద్ కుమార్ ని ఎమ్మెల్యే గా గెలిపిస్తే, ఎంతో అభివృద్ధి జరుగుతుందని స్థానిక ప్రజలల్లో వుంది. ఎక్కడికి వెళ్లిన, ప్రజరణ పెరుగుతుండగా, ముఖ్యమంత్రి వర్యటన తరువాత పశ్చిమలో సానుకూల వాతావరణం పెరిగింది. దీనితో ఆడారి గెలుపు ఖాయం అని ప్రజల నోట వినిపిస్తోంది. సేవా తత్పరులు, మంచితనానికి మచ్చుతునక అయిన ఆడారి ఆనంద్ అంటే పశ్చిమ ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందంటే ఆయన చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలే కారణం. నిరంతరం ప్రజా సేవే పరమావధిగా భావించిన ఆనంద్.. నిత్యం ప్రజల్లోనే వుంటూ.. ప్రజా నేత గా ప్రజాభిమానం పొందుతున్నారు.

యాప్ తో మన్నలు :

మీతో ఆనంద్ యాప్ ఆడారికి బాగా కలిసొచ్చింది. యాప్ ద్వారా వచ్చిన అనేక సమస్యలు పరిష్కరించి, ప్రజల మన్ననలు పొందారు. ప్రజలు ఆడారి కార్యాలయానికి రాకుండానే, ఇంటి దగ్గర నుంచి సమస్యలను తెలియజేసే అవకాశం కల్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అభ్యర్థన పై చర్యలు తీసుకుంటూ, సమస్య తెలియజేసిన ఫిర్యాదికి, సమస్య పరిష్కారం విషయం తెలిపే విధంగా చేపట్టే చర్యలు, అందరి నుంచి జేజేలు పలికించాయి.

రిసెప్షన్ సెంటర్ల వద్ద పక్కా ఏర్పాట్లు

విజయనగరం: రిసెప్షన్ సెంటర్లవద్ద అన్ని వసతులను కల్పిస్తూ, పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆమె జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయం, డెంకాడ మండలంలోని లెండి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించారు. వాహనాల పార్కింగ్ కోసం పరిసర ప్రాంతాలను సైతం పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగురూములు, బారికేడింగ్, పార్కింగ్, భోజన ఏర్పాట్లు పై సమీక్షించారు. లెండి కళాశాలలో రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట నియోజకవర్గాలు, జెఎన్‌టియుజివిలో బొబ్బిలి, విజయనగరం నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిసెప్షన్ సెంటర్ నిబ్బందితోపాటు, పోలింగ్ అనంతరం ఇవిఎంలను తీసుకువచ్చే అధికారులు, సిబ్బంది రాకపోకలకు ఎక్కడా ఇబ్బంది పడకుండా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటర్ల తగినంత వెలుగు, పూర్తి లైటింగ్‌తో ఏర్పాటు చేయాలన్నారు. ఇవిఎంలను తీసుకొని రావడానికి, స్ట్రాంగురూములోకి తరలించడానికి, అవసరమైన పజ్రాలను నింపేందుకు, అందజేసేందుకు వీలుగా కౌంటర్లు ఉండాలన్నారు. బస్సులు, అధికారుల వాహనాలు లోపలికి రావడానికి, సిబ్బందిని దించి బయటకు వెళ్లడానికి వీలుగా రెండు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని, ఎక్కడా ట్రాఫిక్ జామ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల్లో స్పెషల్ కౌంటర్లు, ఆర్ఓ టేబుల్, హెల్ప్ డెస్క్, ప్రూటినీ, మైక్రో అబ్జర్వర్స్ కోసం కూడా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.

అధికారులకు, సిబ్బందికి వేసవిని దృష్టిలో పెట్టుకొని, అందుకు తగ్గట్టుగా భోజన సదుపాయాన్ని కల్పించాలని ఆదేశించారు. భోజనం నాణ్యతగా, రుచికరంగా ఉండేలా చూడాలని, నరపడినంత నరఫరా చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భోజనం కోసం ఎక్కడా రద్దీ ఏర్పడకుండా, తగినన్ని కౌంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు, సరఫరా చేసేందుకు అవసరమైనంతమంది సిబ్బందిని కూడా నియమించాలని సూచించారు. సిబ్బంది ఇవిఎంలతో లోపలికి వచ్చిన దగ్గరనుంచి, తమకు కేటాయించబడ్డ కౌంటర్లకు సులువుగా చేరుకొనేవిధంగా, గుర్తించే విధంగా నేమ్ బోర్డులు, డైరెక్షన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని ప్రతీచోటా కల్పించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఇవిఎంల స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, పనులు వెంటనే మొదలు పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట శ్రీనివాస్, డిఆర్ఓ ఎన్‌డి అనిత, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆయా కేంద్రాల నోడల్ అధికారులైన మెప్మా పిడి ఎం.సుధారావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఎన్ఎస్ కార్పొరేషన్ ఇడి సుధారాణి, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, జెడ్‌పి సిఇఓ శ్రీధర్ రాజా, డిఎన్‌ఓ మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డిఎం మీనాకుమారి, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేనలో చేరిన పలువురు వైసీపీ నాయకులు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి మున్సిపాలిటీ 8వ వార్డ్ వైసిపి నాయకులు భర్త చిరంజివి సోమవారం నాడు అధికార పార్టీని వీడి తన అనుచర వర్గంతో కలిసి హరిపురంలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చిరంజివి మాట్లాడుతూ తమ వార్డులో ఈ 5 సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయారని అందుకే సుందరపు విజయ్ కుమార్ యలమంచిలి మున్సిపాలిటీతో పాటుగా తమ వార్డులో సంపూర్ణ అభివృద్ధి చూస్తారనే నమ్మకంతో జనసేన పార్టీలో చేరినన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా సంయుక్త కార్యదర్శి కొఠారు నరేష్, జనసేన, టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ,మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు పల్లా సత్యనారాయణ, బిజెపి, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి టీడీపీ జనసేన మాజీ సైనికులు చేరిక

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అధికార వైసిపి ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి భీమిలి జోన్ 2, 3 డివిజన్లకు చెందిన తెలుగుదేశం, జనసేన, మాజీ సైనికులు పలువురు చేరారు. స్థానిక ఎంఎల్ఏ, భీమిలి అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం లో ఆదివారం జరిగిన కార్యక్రమం లో మాజీ సైనికులు 150 మంది, అలాగే తెలుగుదేశం, జనసేన నుండి బోయపీధి లో మాజీ కౌన్సిలర్ ఎల్లాజి ఆధ్వర్యంలో 300 మంది, కమ్మివానిపేట, రెడ్డి సంతపేట నుండి కమ్మి మాధవ్, దినేష్, ఉప్పాడ నాని, కొత్తయ్యరెడ్డి ల ఆధ్వర్యంలో 100 మంది యువకులు వైసీపీ తీర్థం బుచ్చుకొన్నారు. వారికి ఎంఎల్ఏ అవంతి శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి, భీమిలి నుండి అవంతి శ్రీనివాసరావు, విశాఖ ఎంపి గా భొత్స ఝాన్సీ లక్ష్మి గెలుపొందడం ఖాయం అని అన్నారు. మరలా అధికారం లోకి వైసీపీ రావడం జరుగుతుందని మేమంతా అవంతి శ్రీనివాసరావు వెంటే ఉంటామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి జిరు వెంకట రెడ్డి,3 వ డివిజన్ అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపాధి నైపుణ్యం కోసం శిక్షణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల కోసం ఉపాధి కల్పనా నైపుణ్యతలో దీర్ఘకాలిక స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ జి.మదుకుమార్ తెలిపారు. రేసవు వాని పాలెం లో గల కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంజనీరింగ్ రంగం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటుంది అన్నారు. టెక్నాలజి ఇంజనీరింగ్ రంగంలో ఎల్ అండ్ టీ సుస్థిర స్థానం సంపాదించుకున్న ట్లు తెలిపారు.

డాక్టర్ లంకపల్లి బుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్, ఎల్ అండ్ టీ ఎడ్యు టెక్ సంస్థతో ఒప్పందం (ఎం ఓ యు) చేసుకుంటున్నాదని సంతోషం వ్యక్తం చేశారు. భారత దేశంలో మొగ ఇంజనీరింగ్ కంపని ఎల్ అండ్ టీ అన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు కెరీర్ కి ఎంతో ఉపయోగం ఉంటుంది అన్నారు.

విద్యార్థులు తయారు చేసే పరికరాలు ఎల్ అండ్ టీ సంస్థకు పంపడానికి, సంస్థ ప్రాజెక్టులు విద్యార్థులు అధ్యయనం చేయడానికి ఈ ఎం ఓ యు ఉపయోగ పడుతుంది అన్నారు.

, ఎల్ అండ్ టీ ఎడ్యు టెక్ -కాలేజ్ కనెక్ట్, బిజినెస్ హెడ్ ఎం. ఎస్. ఫెలిన్ మాట్లాడుతూ,

విద్యార్థులు ఉద్యోగం తో పాటు ఎన్నో విస్తృత అవకాశాలు వున్నాయని తెలుసుకోవాలి అన్నారు. అలాగే, ప్రాజెక్ట్, ఫైనాన్స్ మేనేజ్మెంట్ మీద అవగాహన కలిగి వుండాలి అన్నారు.

మీడియా సమావేశంలో ఎల్ అండ్ టీ రీజనల్ మేనేజర్ మాయాంక్ రంజన్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.దీపక్ చౌదరి , విద్యార్థులు పాల్గొన్నారు.

భారత విద్య ఎక్సలెన్స్ అవార్డులను కైవసం చేసుకొన్నడైట్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):) ను బహుకరించారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధముగా విద్యలో శ్రేష్ఠత కు గుర్తింపు డైట్ కళాశాల " ఓవరాల్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ " అవార్డు ను పొందిందని తెలిపారు. ఈ రెండు అవార్డులను 21 -04 -2024 న ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి వి జ డి .ప్రసాద రెడ్డి మరియు ఎ.ఎసిఈఈ చీఫ్ ఎక్సక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్ర శేఖర్ చేతులమీదుగా ఎ యూ లో బహుకరించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు .కళాశాల విభాగాధిపతులు కె .నుజాత , గోపాలమ్మ , పూర్ణప్రియ ఎ వెంకటేశ్వర రావు ,ఎ

దేవి ప్రసాద్ ,సవిత్ర ,అకాడమిక్ డీన్ పార్వతి ,డీన్ అడ్మిన్ డా ఈశ్వర రావు ,అకాడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ ,అధ్యాపకులు ,సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

అట్టహాసంగా వైఎస్ఆర్‌సీపీ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి ముత్యాలనాయుడు నామినేషన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సుమారు 45 కిలో మీటర్ల మేర భారీ ర్యాలీతో వైసీపీ మద్దతుదారులతో కూటమి ప్రత్యర్థుల గుండెలదిసేలా అట్టహాసంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి జిల్లా వైసీపీ పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా, ఎస్సిలకు పండుగ వాతావరణాన్ని తలపించేలా భారీగా ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించి, నాయకులు ,కార్యకర్తలు, అభిమానుల నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకొని సందడి చేశారు. తొలుత డివ్యూటీ సీఎం స్వగ్రామం తారువలో మార్గమాంబ అమ్మవారిని దర్శించుకొని ర్యాలీగా కె.కోటపాడు, చౌడువాడ, వెంకన్నపాలెం, మీదుగా అనకాపల్లి గుండాల జంక్షన్, నాలుగు రోడ్ల జంక్షన్, సుంకరమెట్ట జంక్షన్, మీదుగా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం చేరుకొని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట ఎంపీ సత్యవతి, అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జల్లా నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

మామిడిపాలెంలో శాస్త్రోక్తంగా శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఆలయం ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామంలో సి.ఎల్.మోహనరావు మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ పరదేశమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు రత్నాకర్ ని సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో కళా హోమం, యంత్ర సంప్రోక్షణ, మండప పూజలు, శిఖర ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి, ఆలయ సంప్రోక్షణ, ప్రధమ పూజ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని తిలకించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో రత్నాకర్ పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న దాడి రత్నాకర్

గంటా సమక్షం లో టీడీపీ లోకి చేరిన వైసీపీ నాయకులు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజక వర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షం లో పద్మనాభం మండలం కు చెందిన అధికార పార్టీకి చెందిన వైసీపీ నాయకులు పలువురు తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. స్థానిక గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ పద్మనాభం మండలం కొవ్వాడ పంచాయితీ సర్పంచ్ పాన్నకాయల రత్నం, ఉప సర్పంచ్ కోన మజ్జి గౌరీ, మాజీ సర్పంచ్ లు కరిమిరెడ్డి లోకనాధం, లక్ష్మి మాజీ ఎంపీటీసీ తొత్తల వేసి పార్టీ లోకి సాదరం గా వెంకునాయుడు వంకాయల చిన్న, 2,6,7,9,10 వార్డు సభ్యులు బండారు మణి, లగుడు నవ్వాసినాయుడు, బొక్కల అప్పారావు, పాన్నకాయల సత్యవతి, అప్పల నూరి, బండారు సత్యం, వంకాయల చిన్న మరో 200 మంది వైసీపీ సీనియర్ నాయకులు తెలుగుదేశం తీర్థం బుచ్చుకొన్నారు. అలాగే ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ దుక్కువాని పాలెంకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ఇల్లిపిల్లి మునలయ్య కూడా టీడీపీ లోకి చేరారు.వారికి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భం గా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, రాష్ట్రం అభివృద్ధి లేకుండా జగన్ ప్రజలను మోసగించారని ఆయన ఆరోపించారు జగన్ పాలన పై నమ్మకం లేనే ఆ పార్టీ వారే తెలుగుదేశం పార్టీ లోకి భారీగా చేరుతున్నారని ఆయన అన్నారు. నుపరిపాలన కోసం రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. పై కార్యక్రమాల్లో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కొరాడ రాజబాబు సర్పంచ్ లక్ష్మి ఈశ్వరరావు, ఉప సర్పంచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.కాగా ఇటీవల మండలం లో కుసులవాడ గ్రామ పంచాయితీ నుంది వైసీపీ శ్రేణులు టీడీపీ లోకి చేరిన వెంటనే మరలా అదే మండలం కొవ్వాడ పంచాయితీ లో వైసీపీ నాయకులు భారీగా చేరడం గమనార్హం.

రెండవ ఏడాది పదిలో ప్రథమ స్థానం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా పదవ తరగతి ఫలితాల్లో రెండవ ఏడాది కూడా మొదటి స్థానంలో నిలిచి విజయ కేతనం ఎగురవేసింది. రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షల ఫలితాలు సోమవారం విడుదల చేసింది. 96.37 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గత ఏడాది సైతం 87.47 శాతంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది 10064 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. అందులో 4861 మంది బాలురు, 5203 మంది బాలికలు. 8955 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలోను, 854 మంది ద్వితీయ స్థానంలోను, 255 మంది తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు.

జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలలో భాగంగా అనేక పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించాయి. టిఐర్ ఎం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కె వి గౌతమి 591 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది.

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లాలో అమలు చేసిన "నా బడి నాకు గర్వకారణం" (My School My Pride) మంచి ఫలితాలు సాధనకు దోహదం చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులను ఉన్నత పాఠశాలకు దత్తత అధికారులుగా నియమించడం జరిగింది. దత్తత అధికారులు వారంలో కనీసం రెండు సార్లు పాఠశాలను సందర్శించి విద్యార్థులలో విద్యా ప్రమాణాలు, భవిష్యత్తులో విద్యావకాశాలు, ఉన్నత అధికారులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం స్ఫూర్తిని కలిగించడం జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పీఠంపేట బటిడిఏ ప్రాజెక్ట అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం బటిడిఏ ప్రాజెక్ట అధికారి పి. విష్ణు చరణ్ తో సహా అందరూ జిల్లా అధికారులు దత్తత అధికారులుగా ఉంటూ తమ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయ బాధ్యతలతో పాటు వ్యక్తిగత వికాస నిపుణులుగా వ్యవహరించారు.

వరుసగా రెండవ ఏడాది జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. " నాకు మొదటి ర్యాంక్ వచ్చినంత ఆనందంగా ఉంది. గొప్ప సంకల్పిని ఇచ్చింది" అంటూ పేర్కొన్నారు. ఇది అందరి సమష్టి కృషి ఇందులో భాగస్వామ్యం అయిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, దత్తత అధికారులు అందరికీ ఈ విజయం అంకితం అన్నారు. ఇదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ కొనసాగి జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆకాక్షించారు. జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యా శాఖ అధికారి గార పగడాలమ్మ, జిల్లా అధికారులు అభినందనలు తెలిపారు.

విజయగణపతికి ప్రత్యేక పూజలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో విజయగణపతికి ప్రత్యేక పూజలు చేసారు. హస్త నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయం అర్చకులు దాణక్య, శ్రీహర్షలు వేదమంత్రాల నడుమ విజయ గణపతికి పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎస్ఎంఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజపల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్ఎస్సి పరీక్షల్లో సత్తా చాటిన ప్రశాంతి నికేతన్ విద్యార్థులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పదో తరగతి ఫలితాల్లో స్థానిక ప్రశాంతి నికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసి మరోసారి తమ సత్తా ను చాటుకున్నారు . 588 మార్కులతో కే . వర్షిణి(మొదటి స్థానం లో నిలిచింది . 578 మార్కుల తో చినూహిని మరియు రెండవ స్థానంలో రియానా మరియు డి.చంద్రిక లక్ష్మి ప్రియా 577, పి. రిషిత 574 , కే.నమిత 572 . 570 పైగా ఐదుగురు ,560 పైగా నలుగురు 550 కి పైగా ఆరుగురు, 540 కి పైగా ఆరుగురు 530 కి ఆరుగురు, 520 కి పైగా అరుగు 510 కి పైగా ముగ్గురు 500 కి పైగా ఐదుగురు సాధించారు. గణితం లో 8 మంది 100 కి 100 సాధించారు సైన్స్ లో100 కి 100 ఒక్కరుకి తెలుగులో ముగ్గురు 100 కి 100 సాధించారు 500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 42 మంది . ప్రతి సబ్జెక్టు లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండంట్ సర్ డి. వి క్రిసానారావు గారు , అగనంపుడి స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ , స్కూల్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస రావు , ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

పార్వతీపురం రూరల్ గ్రామీణం, (విశాఖ సమాచారమ్): వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బాలగుడబ గ్రామాన్ని సోమవారం ఆయన పర్యటించారు. జ్వరాలు,వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో వైద్య సిబ్బంది చేపట్టిన నివారణ కార్యక్రమాలను పర్యవేక్షణ చేశారు. ఫీవర్ సర్వేలెన్స్ ద్వారా జరిపిన నిర్ధారణ పరీక్షలు,వాటి నివేదికలు పరిశీలించారు. దీర్ఘకాలిక రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పరిశీలించి,అవసరమైన ప్రదేశాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయించారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా,డెంగ్యూ తదితర జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ద్రైడే అందరూ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ అధికారి ధనుంజయరావు, సూపర్ వైజర్ జయగౌడ్,వైద్య సిబ్బంది శ్రీధర్, జగదీష్, రామలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కేఎస్ఎన్ రాజు



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా చోడవరం అసెంబ్లి నియోజకవర్గం నుంచి ఎన్ డి ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆయన తమ నామినేషన్ల ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు నైతు ఉపాధ్యక్షుడు గునూరు మల్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు తెలిపాయి.

పీఎం పాలెంలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రామానుజ చిన్న జియర్ స్వామి వారి శ్రీ శ్రీ శ్రీ చిన్న శ్రీమన్నారాయణ మంగళాశాసనములతో పీఎం పాలెం పీటి పీ దేవి, పీటి టీం మధురవాడ రమ్ము, పీటి టీం కలిపి ధరిత్రి దినోత్సవం సందర్భంగా పీఎం పాలెం నన్ ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ కుమారి సహకారంతో 150 మంది విద్యార్థులు 10 మంది టీచర్ల వికాస తరంగిణి కలిపి ఎంవివి సిటీ టీం భారతి అందరం కలిపి ప్లేయర్స్‌తో ర్యాలీ చేసారు పిల్లలతో మొక్కలు నాటించారు. ఆచార్య మంగళ శాసనములతో ఈ కార్యక్రమం చేసారు. జై శ్రీమన్నారాయణ పి దేవి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి విద్యా పరిషత్ లో ఏఐ టూల్స్ అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ మరియు పీజీ కోర్స్ (ఆ) రీసెంట్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ కమ్యూనికేషన్స్ డాటా ఎనాలిటిక్స్ అండ్ సైబర్ మెస్ యూజింగ్ ఏఐ టూల్స్ అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రాంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ప్రారంభ సదస్సును నిర్వహించారు. ప్రొఫెసర్ పి రాజు గణపతి గారు జాయింట్ సెక్రెటరీ జివిసిసిడి పిజిసి (ఆ) ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరస్పర సహకార పరిశోధన చేయడం ద్వారా కమ్యూనికేషన్ రంగంలో నూతన ఆవిష్కరణలను పొందవచ్చని సూచించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రజని, ఇన్చార్జ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ పి వి ఏసయ్ గారు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ డి గిరిధర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పి ఏ నాగేశ్వరరావు గారు ప్రొఫెసర్ ఎస్ కృష్ణవేణి గారు, వివిధ విభాగాధిపతులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్ లో స్టార్టప్ ప్రారంభించిన వరుణ్ సత్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వరుణ్ సత్యం, కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్ మరియు విశాఖపట్నం నుండి మొదటి తరం వ్యవస్థాపకుడు, దావోస్ ప్రోటోకాల్ సహ వ్యవస్థాపకుడు మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి ఇ ఓ) నేవథ్యంతో, 2016 బ్యాచ్ నుండి బ్లాక్‌చెయిన్ మరియు క్రిప్టో సాంకేతికతల బ్యాక్ గ్రౌండ్ తో వాటిని భారతదేశం అందిపుచ్చుకోవటంలో వరుణ్ ముందంజలో ఉన్నారు. మొదట ఫ్రీలాన్స్ గ్రాఫిక్ డిజైనర్‌గా వరుణ్ తన ఉపాధిని ప్రారంభించి , కళాశాలలో 3వ సంవత్సరం నమయంలోనే వ్యవస్థాపకతలో ప్రవేశించారు. తతనిలోని అసాధారణ ప్రతిభ మరియు వ్యాపార

దక్షత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన నవోదయ్ స్టార్టప్ కార్యక్రమానికి మొదటి ఐదు మంది విద్యార్థుల స్టార్ట్ అప్ లలో ఒకనిగా ఎంపిక చేసింది. అటుతర్వాత అతను స్టార్ట్ అప్ విలేజ్ లో చేరటం, అక్కడ అతను రాష్ట్ర స్టార్టప్ విద్యార్థులలో అత్యంత ప్రతిభావంతునిగా రాణించటం జరిగినది. అంతేకాక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో స్టార్టప్ విద్యార్థులను ఈ ప్రాంతంలో ప్రోత్సహించటలో వైజాగ్ స్టార్టప్ సభ్యునిగా వరుణ్ కీలక పాత్రను పోషించారు.

స్టార్టప్ ఇండియా ప్రారంభోత్సవానికి నరేంద్ర మోదీ నుండి ఆహ్వానం అతను అందుకున్నప్పుడు అతని గుర్తింపు తేటతెల్లమైంది. ప్రపంచవ్యాప్తంగా గౌరవనీయమైన 900 మంది అతిథులతో అతను చేరాడు. ప్రధానంగా , అతను ఎబటియుని మరియు జిటియు ద్వారా అతను ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పాలసీ ప్రేమ్‌పర్క్ జాబితాలోని వారిలో అతి పిన్న వయస్కుడైన వ్యక్తిగా నమోదుపొందారు.

వరుణ్ 4వ సంవత్సరంలో ఉండగానే , జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటం, ఎస్ పి కంపెనీ ద్వారా 10,000 జట్లలో అతని బృందం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఒక మైనర్ గా ఎంపిక కావటం ,మొదటి ఏడు స్థానాల్ స్థానం సంపాదించి, గణనీయమైన విజయాన్ని సాధించటం జరిగినది. ఇదే సమయంలో అతను అడ్వోజ అనే యాడ్ టెక్-ఆధారిత స్టార్టప్‌ను స్థాపించారు, ఇది ప్రత్యేకతను సాధించటమే కాక లిస్టప్ లోని వెబ్ సమ్మిట్ లో భారతదేశం నుండి దర్శించిన మొదటి పది స్టార్టప్‌లలో మొదటి స్థానం పొందినది.

టివి 5 న్యూస్ ఛానెల్‌లో వరుణ్ స్టార్టప్ జంక్షన్ టీవీ ప్రదర్శనలో గెలుపొందినపుడు అతను సాధించిన విజయాలు మరింతగా గుర్తించబడ్డాయి. ముఖ్యంగా, అతను భారతదేశం నుండి మొదటి విద్యార్థి వ్యవస్థాపకునిగా , రిచర్డ్ బ్రాన్సన్‌కు మొయిల్ పంపటం , దానికి విజయవంతంగా ప్రత్యుత్తరాన్ని అందుకావటంతో అనేక స్థానిక వార్తా సంస్థలు అతనిపట్ల ఆసక్తిని కనపరిచాయి..

వెబ్ సమ్మిట్‌లో గ్లోబల్ ఎక్స్‌పోజర్ తర్వాత వరుణ్ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీకి మారారు. అతను తన స్నేహ మెంబర్ మాతవ తరం అల్మోరా, క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకును ప్రారంభించటకు రెండు నెలల ముందు డార్విన్ లాబ్స్‌లో ఇవెర్ (ఎంట్రప్రెన్యూర్-ఇన్-రెసిడెన్స్) గా పనిచేశారు. క్రిప్టో ప్రాక్టిస్ కోసం సెట్టుబడి పెంపును మరియు అల్మోరా ద్వారా సాంకేతికతలు ఆత్యాధునిక అభివృద్ధిని సులభతరం చేసింది. అయితే, 2018లో మార్కెట్ క్రాష్ కారణంగా, అల్మోరా మూసివేసి, వరుణ్ ప్రముఖ క్రిప్టో కంపెనిల కోసం పని చేయటానికి దారితీసింది.

కన కేపిలో, వరుణ్ తొలి దశలో భాగంగా ఎంజి, కాయ్ కి గణనీయమైన కృషి చేసారు. వ్యవస్థాపక బృందంలో సస్టినీతంగా పని చేస్తూ, కేపిలు 1.5 సంవత్సరాల వ్యవధిలో $200 మిలియన్ల నుండి $1.4 బిలియన్ల మార్కెట్ క్యాప్ సాధించటులో వరుణ్ కీలక పాత్ర పోషించారు.

ప్రవర్తనా నియమావళి అమల్లో అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నంతకాలం అప్రమత్తంగా ఉండాలని, అధికారులంతా సమన్వయం వ్యహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను తూర్పు నియోజకవర్గ ఆర్.ఓ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశించారు. స్థానిక ఆశీలుమెట్ట వద్దనున్న జోనల్ - 3 కార్యాలయంలో ఎంసీసీ, ఎస్.ఎస్.టి., వి.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి., వీవీటీ బృందాల నోడల్ అధికారులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. తనిఖీలు విస్తృతం చేయాలని, అన్ని కార్యకలాపాలపై నిఘా ఉంచాలని చెప్పారు.

బీఫామ్ అందుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి కె యస్ యస్ రాజు

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం అసెంబ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కె యస్ యస్ యస్ రాజు ఆదివారం విజయవాడలో పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా బీఫామ్ అందుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అద్దంకిలో ఈనెల 25వ తేదీన నామినేషన్ ఉంటుందని పేర్కొన్నారు. చోడవరం ప్రజలు ఆదరిస్తారన్న నమ్మకం ఉందని తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676